నేటి నిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com

E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ మంగళవారం 26-10-2022 RNI No.52865/93·Postal No\.H/SD/258/2020-2022 ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 సంపుటి:29 సంచిక: 65 పేజీలు:6 వెల: రూ.1/-

మయన్మార్‌లో సైన్యం దాడులు.. 80 మంది మృతి

న్యూఢిల్లీ, అక్టోబర్ 25:మయన్మార్‌లో సైనిక పాలన అరాచకం సృష్టిస్తున్నది. ప్రభుత్వానికి వ్యతిరేకంగా గళం వినిపిస్తుండటంతో వారిని అణిచివేసేందుకు వైమానిక దాడులకు దిగింది. ఈ దాడుల్లో దాదాపు 80 మంది మరణించినట్లుగా సమాచారం. మృతుల్లో ఒక గాయకుడితోపాటు వ్యాపారవేత్తలు, సామాన్య పౌరులు కూడా ఉన్నారు. క్షతగాత్రులను స్థానిక దవాఖానకు తరలించారు. కచిన్ రాష్ట్రంలో జరుపుకుంటున్న వేడుకలపై సైన్యం విరుచుకుపడటంతో మారణకాండ చోటుచేసుకున్నది.

మయన్మార్ సైన్యం జరిపిన వైమానిక దాడుల్లో పలువురు గాయకులు, సంగీత విద్వాంసులు సహా 80 మందికి పైగా మరణించారు. వందకు పైగా గాయపడినట్లు తెలుస్తున్నది. కచిన్ జాతి మైనారిటీ గ్రూపునకు చెందిన ఓ రాజకీయ సంస్థ వార్షికోత్సవ వేడుకలు నిర్వహించగా.. వారు హాజరైనట్లుగా తెలుస్తున్నది. మూడు జెట్ ఫైటర్లతో సైన్యం నాలుగు బాంబులు జారవిడిచింది. ఆంగ్‌సాన్ సూకీ నుంచి అధికారాన్ని హస్తగతం చేసుకున్న అనంతరం సైన్యం జరిపిన దాడుల్లో ఇది అతి పెద్దదిగా చెప్పవచ్చు. ఆర్మీ సైనిక శిక్షణ కోసం ఉపయోగించే హపకాంత్ టౌన్‌షిప్‌లోని ఆంగ్ బార్లే గ్రామానికి సమీపంలో దాడులు జరిగాయి.

బీజేపీ పాలిత రాష్ట్రాల్లో కుల, చేతి వృత్తులను నిర్వీర్యం చేస్తున్నారు: ప్రణవానంద స్వామి

హైదరాబాద్, అక్టోబర్ 25: కర్ణాటక గీత కార్మికుల సమస్యలపై సానుకూలంగా స్పందించినందుకు తెలంగాణ మంత్రులు కేటీఆర్, శ్రీనివాస్ గౌడ్‌లకు.. గీత కార్మికుల పక్షాన కర్ణాటకలో కల్లు నిషేధంపై సుదీర్ఘ కాలంగా పోరాటం చేస్తున్న శ్రీ నారాయణగురు శక్తిపీఠం పీఠాధిపతులు.. ఆర్య, ఈడిగ రాష్ట్రీయ మహామండలి జాతీయ అధ్యక్షుడు డాక్టర్ ప్రణవానంద స్వామి కృతజ్ఞతలు తెలిపారు. హైదరాబాద్‌లోని కేటీఆర్ క్యాంప్ కార్యాలయంలో మంత్రులను కలిసి కృతజ్ఞతలు చెప్పారు.

గీత కార్మికుల సంక్షేమం, అభివృద్ధి కోసం తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను కర్ణాటక రాష్ట్రంలో కూడా అమలు చేయాలని ప్రణవానంద స్వామి డిమాండ్ చేశారు. కర్ణాటకలో బీజేపీ ప్రభుత్వం కల్లును నిషేధించి గీత కార్మికుల ఉపాధిని దెబ్బతీసింది. వారి ఆత్మగౌరవాన్ని దెబ్బకొట్టింది. దాంతో కర్ణాటకలోని బీజేపీ సర్కారు తీరును తెలంగాణ రాష్ట్ర ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ మంత్రి వీ శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి కేటీ రామారావు పలు వేదికలపై ఎండగట్టారు.

ఈ నేపథ్యంలో బీజేపీ పాలిత రాష్ట్రాల్లో కులవృత్తులను, చేతి వృత్తులను నిర్వీర్యం చేసి వెనుకబడిన వర్గాలకు చెందిన ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ప్రణవానంద స్వామి మంత్రులకు వివరించారు. తెలంగాణలో సీఎం కేసీఆర్ గౌడ కులస్తులకు వర్తింపజేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను కర్ణాటకలో అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర గౌడ సంఘం అధ్యక్షుడు పల్లె లక్ష్మణ్ రావు గౌడ్, ప్రధాన కార్యదర్శి ప్రశాంత్ గౌడ్, అఖిల భారత గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కూరెళ్ళ వేములయ్య గౌడ్, సంఘం రాష్ట్ర నేతలు ధనుంజయ గౌడ్, రవి గౌడ్, సుదర్శన్ గౌడ్, సంజయ్ గౌడ్, ప్రతాప్ గౌడ్, బత్తిని లతా గౌడ్, అనిల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

దేశంలో పాక్షిక సూర్యగ్రహణం.. 2007 తర్వాత మళ్లీ ఇప్పుడే అంటున్న శాస్త్రవేత్తలు

హైదరాబాద్, అక్టోబర్ 25:దేశంలోని అనేక ప్రాంతాల్లో పాక్షిక సూర్యగ్రహణం కనిపిస్తోంది. చంద్రుడు సూర్యుడిని కమ్మేయడం ప్రారంభమైన తర్వాత మొదటిసారి ఢిల్లీలో సాయంత్రం 4:29 గంటలకు గ్రహణం కనిపించింది. ఇక్కడ చంద్రుడు సూర్యుడిని 43 శాతం కమ్మేయడం చూడొచ్చు. ఇక.. ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ గోరఖ్‌పూర్‌లో పాక్షిక సూర్యగ్రహణాన్ని చూశారు. శ్రీనగర్‌లో సూర్యగ్రహణం గరిష్టంగా 55 శాతం కనిపించిందని పీటీఐ న్యూస్? ఏజెన్సీ తెలిపింది.

అమావాస్య రోజున చంద్రుడు భూమికి, సూర్యునికి మధ్య వచ్చినప్పుడు సూర్యగ్రహణం సంభవిస్తుంది. చంద్రుడు, సూర్యుడిని పాక్షికంగా కవర్ చేసినప్పుడు పాక్షిక సూర్యగ్రహణం సంభవిస్తుంది. అని ఖగోళ శాస్త్రవేత్తలు చెబుతున్నారు. కాగా, సూర్యుడు, చంద్రుడు, భూమి సరిగ్గా ఒకే అక్షాంశంలోకి వచ్చినప్పుడు ఇట్లా సూర్యగ్రహణం ఏర్పడుతుంది. సూర్యుని ఉపరితలంపై ఒక చిన్న భాగంలో చీకటి నీడ ఉన్నట్లు కనిపిస్తుంది. ఇక.. పాక్షిక సూర్యగ్రహణంలో మూడు దశలు ఉంటాయి.. వీటిలో ప్రారంభం, గరిష్ట స్థాయికి చేరుకోవడం, ముగింపు వంటి అంశాలుంటాయని తెలుస్తోంది.

ఇక.. పాక్షిక సూర్యగ్రహణం 2007 తర్వాత మొదటిసారిగా భారతదేశంలో కనిపించడం ప్రత్యేకంగా చెప్పుకోవచ్చు. 2032 వరకు భారతదేశంలో పాక్షిక సూర్యగ్రహణం కనిపించలేదు. అల్యూమినైజ్డ్ మైలార్, బ్లాక్ పాలిమర్, షేడ్ నంబర్ 14 యొక్క వెల్డింగ్ గ్లాస్ వంటి సరైన ఫిల్టర్‌ని ఉపయోగించడం లేదా టెలిస్కోప్ ద్వారా కానీ, తెల్లటి బోర్డుపై సూర్యుని ఇమేజ్‌ని ప్రొజెక్షన్ చేయడం ద్వారా కానీ సూర్యగ్రహణాన్ని చూడడం సురక్షితమని డాక్టర్లు చెబుతున్నారు. లేకపోతే రెటీనా దెబ్బతిని కంటిచూపు మందగించే అవకాశాలున్నాయని హెచ్చరిస్తున్నారు.

బ్రిటన్ ప్రధానిగా బాధ్యతలు స్వీకరించిన రిషి సునాక్

న్యూఢిల్లీ, అక్టోబర్ 25: ఒకనాటి రవి అస్తమించని సామ్రాజ్యంగా పేరొందిన బ్రిటన్‌లో కొత్త శకం ఆరంభమైంది. దాదాపు 200 ఏండ్ల పాటు భారత్‌లో వలస పాలన సాగించిన బ్రిటన్‌లో భారత సంతతి నేత రిషి సునాక్.. ఆ దేశ ప్రధానిగా మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. బ్రిటన్ అధికారిక సంప్రదాయాల ప్రకారం బకింగ్‌హామ్ ప్యాలెస్‌కు వెళ్లి కింగ్ చార్లెస్-3తో సమావేశమయ్యారు. చార్లెస్-3 ఆహ్వానం మేరకు క్యాబినెట్‌ను ఏర్పాటు చేశారు.

అంతకుముందు ప్రధానిగా ఉన్న లిజ్ ట్రస్.. తన అధికారిక నివాసం 10-డౌనింగ్ స్ట్రీట్‌లో చివరి క్యాబినెట్ సమావేశం నిర్వహించారు. అటుపై తన రాజీనామా లేఖను రాజు చార్లెస్-3కి సమర్పించారు. దీంతో బ్రిటన్ ప్రధానిగా రిషి సునాక్ ప్రమాణం చేసేందుకు మార్గం సుగమమైంది. చివరి క్యాబినెట్ భేటీ తర్వాత లిజ్ ట్రస్ మాట్లాడుతూ రిషి సునాక్ పాలన విజయవంతం కావాలని ఆకాంక్షించారు. మంచి రోజులు ముందు ఉన్నాయన్నారు. దేశ ప్రధాని అయ్యే అవకాశం రావడం తనకు గొప్ప గౌరవంగా భావిస్తున్నట్లు చెప్పారు.

గతంలో కన్జర్వేటివ్ పార్టీ నేత బోరిస్ జాన్సన్ క్యాబినెట్‌లో మంత్రులుగా రిషి సునాక్, లిజ్ ట్రస్‌లు పని చేశారు. కరోనా వేళ బోరిస్ జాన్సన్ అనుసరించిన వైఖరి, స్కామ్‌ల్లో చిక్కుకుపోతుండటంతో రిషి సునాక్ క్యాబినెట్ నుంచి బయటకు వచ్చేయడంతో బోరిస్ జాన్సన్ ప్రధానిగా వైదొలగక తప్పలేదు. దరిమిలా జరిగిన ప్రధాని ఎన్నికల్లో రిషి సునాక్‌తోపాటు లిజ్ ట్రస్ పోటీ పడ్డారు. కానీ, మెజారిటీ టోరీ పార్టీ సభ్యులు లిజ్ ట్రస్‌కే ఓటేశారు. కానీ, ఇచ్చిన హామీ మేరకు సంపన్నులపై పన్నుల్లో కోత విధించడంతో ఆర్థిక వ్యవస్థ సంక్షోభంలో చిక్కుకున్నది.

ఏకానమీని గాడిలో పెట్టలేక సతమతమైన లిజ్ ట్రస్.. ప్రధాని పదవికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించగానే.. అధికార కన్జర్వేటివ్ పార్టీ అంతే వేగంగా నూతన ప్రధాని ఎంపిక చేపట్టింది. రిషి సునాక్‌తోపాటు మాజీ ప్రధాని బోరిస్ జాన్సన్, పెన్నీ మోర్డాంట్ పోటీ పడ్డారు. కానీ.. పార్టీ ఐక్యత కోసం పోటీ నుంచి తప్పుకుంటున్నట్లు ఆదివారం అర్ధరాత్రి పొద్దుపోయిన తర్వాత బోరిస్ జాన్సన్ ప్రకటించడంతోనే రిషి సునాక్ ఎన్నిక దాదాపు ఖాయమైంది. పెన్నీ మోర్డాంట్ చివరి వరకు పోటీ పడినా.. అవసరమైన వంద మంది ఎంపీల మద్దతు కూడగట్టలేక వైదొలిగారు. ఫలితంగా రిషి సునాక్ ఏకగ్రీవంగా బ్రిటన్ ప్రధానిగా ఎన్నికయ్యారు.

చరిత్రలో నేటినిజం

తం॥ ఆ కట్టె కొడికి స్వరములను,
భీకరమగు పట్టులను, త్రియ భాషలనున్
రాకాశశి వదనమును
నాకోశుం దాసరి-బ్రోచె-నాగూర్ బాబునే !!

(అక్టోబర్ 26 నాగూర్‌బాబు పుట్టిన రోజు...) -రాధశ్రీ

సెల్:9494481210

మునుగోడులో ప్రతిపక్షాలు డ్రామాలు మొదలుపెట్టినయ్: మంత్రి తలసాని

హైదరాబాద్, అక్టోబర్ 25: మునుగోడులో ప్రతిపక్షాల డ్రామాలు మొదలైనయని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ చెప్పారు. ఇవాళ తెలంగాణ భవన్‌లో ప్రెస్ మీట్ నిర్వహించిన ఆయన.. బీజేపీ, కాంగ్రెస్ నేతలు సానుభూతి కోసం చేతికి పట్టీలు కట్టుకుంటారని, ఒకనాడు జ్వరమని చెబుతారని, మరునాడు దాడులు చేశారంటూ ఏడుస్తారని ఎద్దేవా చేశారు. దుబ్బాక, హుజూరాబాద్ నియోజకవర్గాల్లో ఇలాగే జరిగిందని ఆయన తెలిపారు.

కేసీఆర్ నాయకత్వంలో నియోజకవర్గంలో ఫ్లోరైడ్ పూర్తిగా పోయిందని, మునుగోడు ప్రజలు కాంగ్రెస్, బీజేపీల సానుభూతి డ్రామాలు నమ్మవద్దని, నమ్మితే నష్టపోతారని మంత్రి హెచ్చరించారు. వచ్చే సాధారణ ఎన్నికల లోపు మునుగోడు అభివృద్ధిలో మార్పు చూపించకపోతే అప్పుడు ప్రజలు ఏ నిర్ణయం తీసుకున్నా స్వీకరిస్తామన్నారు. ప్రతిపక్ష అభ్యర్థులు వాళ్లపై వాళ్లే దాడులు చేయించుకుని ఏడుస్తారని మంత్రి ఆరోపించారు.

ఓటర్ల సానుభూతి కోసం బీజేపీ అభ్యర్థి రాజగోపాల్‌రెడ్డి జ్వరం డ్రామా ఆడుతున్నారని, కాంగ్రెస్ అభ్యర్థి ఏడుస్తూ సింపతి కోసం ప్రయత్నిస్తున్నారని మంత్రి తలసాని విమర్శించారు. ప్రతిపక్షాలు ఎన్ని డ్రామాలు ఆడినా మునుగోడులో టీఆర్ఎస్ స్పష్టమైన మెజారిటీతో గెలుస్తుందని ఆయన ధీమా వ్యక్తంచేశారు. మునుగోడులో ప్రతిపక్ష ఎమ్మెల్యే ఉన్నా అన్ని పథకాలు అందాయని చెప్పారు.

మునుగోడు పోలింగ్ తేదీ దగ్గరపడుతుండటంతో ఇక సెంటిమెంట్ రగిలించడానికి బీజేపీ ప్రయత్నాలు మొదలుపెడుతుందని మంత్రి ఆరోపించారు. అయితే, తాము కాంట్రాక్టర్ల కోసం రాజకీయం చేసే వాళ్ళం కాదని, కుట్రలు, కుతంత్రాలు తమకు అవసరం లేదని చెప్పారు. కాగా, ప్రెస్‌మీట్‌లో రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్, ఎంఎల్‌సి లు ప్రభాకర్ రావు, ఎగ్గె మల్లేశం, ఎంఎల్ఏలు కాలేరు వెంకటేష్, ముఠా గోపాల్, షీప్ అండ్ గోట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దూదిమెట్ల బాలరాజ్ యాదవ్, మాజీ ఎంఎల్‌సి శ్రీనివాస్ రెడ్డి, టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు క్యామ మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.

బహుజన స్ఫూర్తి ప్రదాతలపై వచ్చే నెల జాతీయ సదస్సు

హైదరాబాద్, అక్టోబర్ 25:బహుజనులకు అండగా నిలిచి సామాజిక ఉద్యమాలు నిర్మిస్తూ సాహిత్య సాంస్కృతిక చరిత్రలను సృష్టించిన సాహిత్య సాంస్కృతిక సామాజిక యోధుల చరిత్రలను నమోదు చేసుకోవడం శుభ పరిణామం అని తెలంగాణ సాహిత్య అకాడమీ చైర్మన్ జూలూరి గౌరి శంకర్ చెప్పారు. తెలంగాణ ఆవిర్భావం తర్వాత భావి తరాలకు మన సాహిత్య సాంస్కృతిక చర్యలను అందించే కార్యక్రమం ముమ్మరంగా సాగుతున్నద న్నారు. సిద్ధిపేట జిల్లా గజ్వేల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నవంబర్ 17, 18 తేదీల్లో 'బహుజన స్ఫూర్తి ప్రదాతలు' అనే అంశంపై జరుగనున్న రెండు రోజుల జాతీయ సదస్సు పోస్టర్‌ను మంగళ వారం అకాడమీలో జూలురు ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా జూలూరి గౌరి శంకర్ మ్లాడుతూ తెలంగాణలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు చెందిన పలువురు సామాజిక ఉద్యమకారులు కలం యోధులుగా మారి అద్భుతమైన సాహిత్య సృష్టి చేశారన్నారు. భాగ్యరెడ్డి వర్మ, ముగ్ధూం మొహినుద్దీన్, కొండా లక్ష్మణ్ బాపూజీ, సామల సదాశివ, కొత్తపల్లి జయశంకర్, బిరుదరాజు రామరాజు, కాపు రాజయ్య, కపిలవాయి లింగమూర్తి, చందాల కేశవదాస్, చిందు ఎల్లమ్మ వంటి అనే మంది తమ కలాలు, గళాల ద్వారా బహుజన స్ఫూర్తి రగిలించిన యోధులని అభివర్ణించారు.

బహుజన గళాలు, కలాలు లేకుండా తెలుగు సాహిత్యమే లేదని జూలూరి గౌరి శంకర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ శ్రీనివాసరెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ రమేశ్ బాబు, తెలుగు శాఖ అధ్యక్షులు వెల్దండి శ్రీధర్, ప్రముఖ సాహిత్య విమర్శకులు కేపీ అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

దాతృత్వాన్ని చాటుకున్న ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

హైదరాబాద్, అక్టోబర్ 25: తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తన దాతృత్వాన్ని చాటుకున్నారు. దీపావళి సంబరాల సందర్భంగా పటాకులు కాల్చి కంటి గాయాల పాలైన వారి కోసం ఆమె ఆర్థికసాయం చేశారు. కంటి గాయాలతో సరోజినీ దేవి కంటి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాధితులకు ఆమె తన సాయం అందజేశారు. ఎమ్మెల్సీగా తనకు లభించే నెల వేతనం నుంచి కంటి గాయాలైన బాధితుల చికిత్సకు అవసరమయ్యే మొత్తాన్ని సాయంగా ఇచ్చారు. నరోజిని దేవి ఆస్పత్రి అధికారులను కలిసిన కవిత.. పటాకులు కాల్చి కంటి గాయాలపాలైన వారి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. తాను సాయంగా ఇవ్వదల్చుకున్న మొత్తాన్ని ఆస్పత్రి వైద్యులకు అందించారు. అంతేగాక కంటి గాయాలైన బాధితులకు సాయంగా వచ్చిన అటెండెంట్‌లకు కూడా మూడు రోజులపాటు భోజన వసతి కల్పించారు. బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరారు.

ముషీరాబాద్ టింబర్ డిపోలో భారీ అగ్నిప్రమాదం

హైదరాబాద్, అక్టోబర్ 25: హైదరాబాద్‌లోని ముషీరాబాద్‌లో మంగళవారం తెల్లవారుజామున భారీ అగ్నిప్రమాదం సంభవించింది. ముషీరాబాద్ ప్రధాన రహదారిపై ఉన్న ఓ టింబర్ డిపోలో మంటలు చెలరేగాయి. ఈ గోదాంలో భారీగా కట్టెలు ఉండటంతో క్షణాల్లో మంటలు అంటుకున్నాయి. మంటలు గమనించిన స్థానికులు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు.

ఘటనాస్థలికి చేరుకున్న రెండు ఫైరింజన్లు మంటలను అదుపు చేశాయి. ఈ ప్రమాదంలో ఎలాంటి ప్రాణ నష్టం జరగకపోవడంతో గోదాం యజమాని, పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు. భారీగా ఆస్తి నష్టం సంభవించినట్లు గోదాం యజమాని పేర్కొన్నారు. పటాకులు కాల్చడంతో ఆ నిప్పులతో మంటలు వ్యాపించాయా లేదా విద్యుత్ షాక్ కారణంగా అగ్నిప్రమాదం జరిగిందా అన్న కోణంలో పోలీసులు విచారణ జరుపుతున్నారు. ఎన్ఆర్ నగర్ పోలీసు స్టేషన్ పరిధిలోని మోతీ నగర్ కల్యాణ్ నగర్ వెంచర్ 3లో సోమవారం రాత్రి అగ్నిప్రమాదం సంభవించింది. మోతీనగర్‌లోని నోబుల్ అపార్ట్‌మెంట్‌పై ఉన్న సెల్ టవర్ కాలిపోయింది. పటాకులు కాల్చడంతో ఆ నిప్పులు ఎగిరి సెల్ టవర్‌కు అంటుకున్నాయి. ఈ ప్రమాదంతో సుమారు రూ. 3 లక్షల ఆస్తి నష్టం జరిగినట్లు సనత్ నగర్ అగ్నిమాపక శాఖ అధికారులు వెల్లడించారు.

శ్రీలంకపై 7 వికెట్ల తేడాతో ఆసిస్ విజయం.. దంచికొట్టిన స్టోయినిస్

న్యూఢిల్లీ, అక్టోబర్ 25:శ్రీలంకతో జరుగుతున్న టీ20 ప్రపంచకప్ మ్యాచ్‌లో ఆస్ట్రేలియా విజయం సాధించింది. 158 పరుగుల లక్ష్యంతో బరిలో దిగిన ఆ జట్టుకు తొలుత శుభారంభం దక్కలేదు. స్టార్ ఓపెనర్ డేవిడ్ వార్నర్ (11) స్వల్ప స్కోరుకే పెవిలియన్ చేరాడు. మిచెల్ మార్ష్ (18) గేరు మార్చే క్రమంలో అవుటయ్యాడు. ఇట్లాంటి సమయంలో గ్లెన్ మ్యాక్స్‌వెల్ (23), మిచ్చెల్? మార్ష్? (18) పరుగులకే అవుటయ్యారు.

అయితే నెమ్మదిగా ఆడినా జట్టును విజయపథానికి తీసుకెళ్లే ప్రయత్నం చేశాడు కెప్టెన్? ఆరాన్? ఫించ్? (31).. ఇక మూడు వికెట్లు పడిపోయిన తర్వాత క్రీజులోకి వచ్చిన మార్కస్? స్టోయినిస్? ఎదురుదాడికి దిగి 18 బంతుల్లోనే 59 పరుగులు చేసి ఆసిస్? విజయంలో కీలకంగా మారాడు. దీంతో శ్రీలంక 16.3 ఓవర్లలోనే ఓటమిచెందింది. ఆసిస్? ఏడు వికెట్ల తేడాతో విజయం సాధించింది.

షూటింగ్ క్రీడాకారిణి ఇషాసింగ్‌ను అభినందించిన మంత్రి శ్రీనివాస్ గౌడ్

హైదరాబాద్, అక్టోబర్ 25: రాష్ట్ర ఆబ్కారీ, క్రీడా శాఖా మంత్రి డాక్టర్ వి శ్రీనివాస్ గౌడ్‌ను హైదరాబాద్ లోని తన క్యాంప్ కార్యాలయంలో ప్రముఖ షూటింగ్ క్రీడాకారిణి ఇషా సింగ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈజిప్టు కైరో లో ఇటీవల జరిగిన వరల్డ్ రైఫిల్,పిస్టోల్ చాంపియన్ షిప్ పోటీలో 25 మీటర్ల జూనియర్ విభాగం, ఐఎస్ఎస్ఎఫ్ వరల్డ్ చాంపియన్ షిప్ లో మూడు పతకాలు సాధించిన ఇషాసింగ్‌ను మంత్రి ఈ సందర్భంగా అభినందించారు. భవిష్యత్తులో మరిన్న పతకాలు సాధించాలని ఆమెకు సూచించారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ చైర్మన్ అల్లిపురం వెంకటేశ్వర రెడ్డి, ఇషా సింగ్ తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఎల్ఐసీ ఉద్యమానికి టీఆర్ఎస్ మద్దతు : బోయినపల్లి వినోద్‌కుమార్

హైదరాబాద్, అక్టోబర్ 25: ఎల్ఐసీ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఆ సంస్థ అధికారులు, ఉద్యోగులు, ఏజెంట్లు చేపట్టనున్న ఉద్యమానికి టీఆర్ఎస్ , కార్మిక విభాగం సంపూర్ణ మద్దతు ఉంటుందని రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ బోయినపల్లి వినోద్ కుమార్ వెల్లడించారు. ఇవాళ హైదరాబాద్‌లో జరిగిన ఎల్ఐసీ ఉద్యమ సన్నాహక సమావేశం లో పాల్గొని దిశానిర్దేశం చేశారు.

దేశవ్యాప్తంగా ఉన్న 12 లక్షల మంది అధికారులు, ఉద్యోగులు, ఏజెంట్లున్న సంస్థను కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం నిర్వీర్యం చేసేందుకు కుట్రలు చేస్తుందని ఆయన మండిపడ్డారు. ఈనెల 29న ఉద్యమ కార్యాచరణపై ఎల్ఐసీ దేశవ్యాప్త ప్రతినిధుల సమావేశం హైదరాబాద్ కేంద్రంగా కీలకం కానుందని పేర్కొన్నారు.

ఎల్ఐసీని ప్రైవేటీకరించే కేంద్ర బీజేపీ ప్రభుత్వ చర్యలను ప్రజల్లో ఎండగడతామని వినోద్ కుమార్ తెలిపారు. ఈ సన్నాహక సమావేశంలో ఎల్ఐసీ ఏజెంట్ల జాతీయ అధ్యక్షులు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాసచారి, రాష్ట్ర అధ్యక్షుడు ప్రభాకర్, వివిధ డివిజన్ల నాయకులు తిరుపతయ్య, రఘు, రవీంద్రనాథ్, జేవీసీ చైర్మన్ బి ఎన్ చారి, టీఆర్ఎస్ కార్మిక విభాగం ఇన్‌చార్జి ఎల్. రూప్ సింగ్, సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్, కార్యదర్శి వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

షూటింగ్ క్రీడాకారిణి ఇషాసింగ్‌ను అభినందించిన మంత్రి శ్రీనివాస్ గౌడ్

హైదరాబాద్, అక్టోబర్ 25: రాష్ట్ర ఆబ్కారీ, క్రీడా శాఖా మంత్రి డాక్టర్ వి శ్రీనివాస్ గౌడ్‌ను హైదరాబాద్ లోని తన క్యాంప్ కార్యాలయంలో ప్రముఖ షూటింగ్ క్రీడాకారిణి ఇషా సింగ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈజిప్టు కైరో లో ఇటీవల జరిగిన వరల్డ్ రైఫిల్,పిస్టోల్ చాంపియన్ షిప్ పోటీలో 25 మీటర్ల జూనియర్ విభాగం, ఐఎస్ఎస్ఎఫ్ వరల్డ్ చాంపియన్ షిప్ లో మూడు పతకాలు సాధించిన ఇషాసింగ్‌ను మంత్రి ఈ సందర్భంగా అభినందించారు. భవిష్యత్తులో మరిన్న పతకాలు సాధించాలని ఆమెకు సూచించారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ చైర్మన్ అల్లిపురం వెంకటేశ్వర రెడ్డి, ఇషా సింగ్ తల్లిదండ్రులు పాల్గొన్నారు.

భారతీయులను గర్వకారణం - యూకె ప్రధానిగా రిషి సునక్ ఎంపిక

దీపావళి పర్వదిన వేడుకల వెలుగుల్లో విరాజిల్లుతున్న భారతీయులను మరో శుభవార్త ఆనంద డోలికల్లో ముంచెత్తుతున్నది. పాక్‌తో క్రికెట్ ఆటలో కొహ్లీ బ్యాటింగ్ మెరుపులు, యూకెలో రిషీ సునక్ ఎంపిక వెలుగుల నడుమ నేడు భారతావని బాణాసంచా కాంతుల్లో తేజోమయంగా భాసిల్లుతున్నది. భారతీయ సంతతికి చెందిన 42-ఏండ్ల మాజీ యూకె ఎక్స్‌చెక్కర్ చాన్సిలర్, యూకె మాజీ ఆర్థికశాఖ మంత్రి రిషీ సునక్ బ్రిటన్ ప్రధానమంత్రిగా పాలన పగ్గాలు చేపట్టడానికి ఏకగ్రీవంగా ఎంపిక కావడం ప్రతి భారతీయుడికి గర్వకారణంగా తోస్తున్నది. రెండు శతాబ్దాలకు పైగా భారత్‌ను అప్రజాస్వామ్యయుతంగా వలసపాలన వలలో బంధించి, దేశ ఆస్తులను కొల్లగొట్టిన ఆంగ్లేయుల దేశమైన యూకెలో ప్రజాస్వామ్యయుతంగా పాలన పగ్గాలు చేపట్టడానికి భారత సంతతికి చెందిన రిషీ సునక్ ఎంపిక కావడం ఓ అద్భుత సంతోష సందర్భమే. బోరిస్ జాన్సన్ రాజీనామా అనంతరం జరుగుతున్న పరిణామాల్లో కన్జర్వేటివ్ పార్టీ నాయకుడిగానే కాకుండా యూకె ప్రధానిగా ఎన్నికల బరిలో నిలిచిన సునక్, లిజ్ ట్రస్ చేతిలో ఓటమి పాలయ్యారు. కేవలం 44 రోజుల్లోనే దేశ ఆర్థిక మాంద్యం, ద్రవ్యోల్బణాలను అదుపు చేయడంలో లిజ్ ట్రస్ విఫలం కావడంతో తన పదవికి రాజీనామా చేయాల్సి వచ్చింది. నేడు మరో సారి కన్జర్వేటివ్ పార్టీ ఏకగ్రీవ ఎంపికతో రిషీ సునక్ ప్రధానమంత్రి పదవికే కాకుండా పార్టీ నాయకుడిగా జంట పదవులు చేపట్టనున్నారు. పలు కుంభకోణాలు, ఆరోపణల నడుమ బోరిస్ జాన్సన్ ప్రధాని పదవి నుంచి తప్పుకోవలసి రావడం మనకు తెలుసు. పార్టీలో రిషీ సునక్ పోటీదారులుగా మాజీ పియం బోరిస్ జాన్సన్‌తో పాటు మాజీ ట్రేడ్ మినిస్టర్ పెన్నీ మోర్డాంట్(67) కూడా నిలిచి విఫలయత్నం చేసారు.

రిషీ సునక్ వ్యక్తిగత జీవితం:

సౌథాంప్టన్, యూకెలో భారతీయ పంజాబీ తల్లితండ్రులు యశ్వీర్, ఉషా సునక్ దంపతులకు 12 మే 1980న జన్మించిన రిషీ సునక్ పాఠశాల విద్యను విన్‌చెస్టర్ కాలేజీలో, 2001లో డిగ్రీ (ఫిలాసఫీ, పాలిటిక్స్, ఎకనమిక్స్)ని లింకన్ కాలేజీ, ఆక్సఫర్డ్‌లో పూర్తి చేశారు. విద్యార్థిగా సెలవుల్లో హోటల్ వేయిటర్‌గా కూడా పని చేసిన రిషీ 2006లో ఫుల్‌బ్రైట్ స్కాలర్‌షిప్ పొంది స్టాన్ఫర్డ్ యూనివర్సిటీలో యంబిఏ పట్టా పొందారు. 2009లో ఇన్ఫోసిస్ నారాయణమూర్తి కూతురు తన సహచర స్టాన్ఫర్డ్ యూనివర్సిటీ విద్యార్థిని అక్షత మూర్తిని వివాహం చేసుకున్నారు.

ఉద్యోగ, వ్యాపారాలు:

2001-04 మధ్య బ్యాంక్ కన్సల్‌టెంట్‌గా, ఫండ్ మెనేజర్‌గా ఉద్యోగాలు చేసిన అనంతరం చిల్డ్రన్ ఇన్వెస్ట్‌మెంట్ ఫండ్ మేనేజ్‌మెంట్ కంపెనీలో పార్ట్‌నర్‌గా చేరారు. ఈ వ్యాపారంలో తృప్తి చెందని రిషీ తన మిత్రులతో కలిసి హెడ్జ్ ఫండ్ స్థాపించి లాభాల బాట పట్టించారు. తన మామగారైన ఇన్ఫోసిస్ యన్ ఆర్ నారాయణ మూర్తికి చెందిన కటామరన్ వెంచర్స్ కంపెనీకి డైరెక్టర్‌గా సేవలందించారు. హిందు మతస్థుడైన రిషీ సునక్ భగవద్గీత సాక్షిగా పదవీ ప్రమాణం చేశారు. యూకె అత్యంత సంపన్నుల జాబితాలో 222వ స్థానంలో నిలిచిన రిషీ సునక్ వ్యక్తిగతంగా ఆల్కహాల్ సేవనానికి దూరంగా ఆధ్యవంతమైన జీవితాన్ని కొనసాగిస్తున్నారు.

రాజకీయ జీవితం:

2014లో కన్సర్వేటివ్ పార్టీ అభ్యర్థిగా యార్క్స్, రిచిమండ్ స్థానం నుంచి ఎంపిక కాబడిన రిషీ, 2015 యూకె సాధారణ ఎన్నికల్లో యంపీగా గెలుపొంది 2017 వరకు 'పర్యావరణం, ఆహారం, గ్రామీణ వ్యవహారాల కమిటీ' సభ్యుడిగా పని చేశారు. 2017 సాధారణ ఎన్నికల్లో మరోసారి భారీ మెజారిటీతో యంపీగా గెలిచి 2018-19 కాలంలో 'పార్లమెంటరీ అండర్ సెక్రటరీ'గా సేవలందించారు. 2019లో 'ట్రెజరీ చీఫ్ సెక్రటరీ'గా నియమించబడ్డారు. 2019 ఎన్నికల్లో యంపీగా తిరిగి ఎంపికైన సునక్ రిషీ 2020-2022 మధ్య 'యూకె ఎక్సుచెక్కర్ చాన్సిలర్'గా కొనసాగారు.

ఇన్వెస్ట్‌మెంట్ అనలిస్ట్, వ్యాపారి, రాజకీయ నాయకుడైన రిషీ సునక్ నేడు గ్రేట్‌బ్రిటన్ ప్రధానమంత్రిగా పదవిని చేపట్టి యూకె ఎదుర్కొంటున్న పలు గంభీర సమస్యలకు సత్వర పరిష్కారాలు చూపుతూ భారతీయ సంతతి సత్తాను చాటాలని కోరుకుందాం. ప్రస్తుతం యూకె ఎదుర్కొంటున్న సమస్యల్లో పెరిగిన ద్రవ్యోల్బణం, తరిగిన నిధులు, పెరిగిన అప్పులు, కుంటుపడిన అభివృద్ధి, ఆర్థిక లోటు లాంటివని ప్రధానంగా గుర్తించబడినవి. ఉన్నత వ్యక్తిత్వం, అత్యుత్తమ నైతికత, ఆర్థిక వ్యవహారాల్లో లోతైన ప్రతిభ కలిగిన సునక్ రిషీ యూకె ప్రధానమంత్రిగా తన ప్రతిభను చాటుతూ, బ్రిటన్‌తో పాటు ప్రపంచ మానవాళి శాంతి, శ్రేయస్సులకు ఊతం ఇవ్వాలని కోరుకుందాం. ఆల్ ది బెస్ట్ రిషీ సునక్. ఇండియన్స్ ఆర్ ప్రౌడ్ ఆఫ్ యు అండ్ ఫర్ యువర్ పాపులర్ పర్సనాలిటీ.

- డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి
99497 00037

పేదలను ఆదుకొనే ఏకైక ముఖ్యమంత్రి కెసిఆర్... ఈదురు ఐలయ్య

-ముఖ్యమంత్రి సహాయనిది నుండి చెక్కులను పంపిణి చేసిన తెరాస అధ్యక్షులు .

మహబూబాబాద్, అక్టోబర్ 25:(నేటినిజం ప్రతినిధి): పెద్దవంగర మండలంలోని బావోజీ తండా, చిన్నవంగర గ్రామాలకు చెందిన భూక్యా పద్మకు 51000 రూపాయలు,బొమ్మేరా సులోచన కు 22500 రూపాయలు ముఖ్యమంత్రి సహాయనిది నుండి చెక్కులను ఎర్రబెల్లి దయాకర్ రావు రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సహకారంతో పెద్దవంగర తెరాస మండల పార్టీ అధ్యక్షులు ఈదురు ఐలయ్య చెక్కులను పంపిణి చేయడం జరిగిందని తెలిపారు.

ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రనీలో పేద ప్రజలు కార్పొరేట్ హాస్పిటల్లో వైద్యం చేసుకున్న కూడా అట్టి ఖర్చులను ముఖ్యమంత్రి సహాయనిది నుండి ఇస్తున్న ఘనత మన ముఖ్యమంత్రి కేసిఆర్ దేనని వారు అన్నారు.

ఈ కార్యక్రమంలో మండల రైతు కోఆర్డినేటర్ పాకనాటి సోమరెడ్డి, చిన్నవంగర గ్రామ పార్టీ అధ్యక్షులు కొండపల్లి విజయపాల్ రెడ్డి,చిన్నవంగర గ్రామ రైతు కోఆర్డినేటర్ పాకనాటి ఉపేందర్ రెడ్డి, తెరాస మండల రైతు ప్రధాన కార్యదర్శి బానోత్ గోపాల్, తెరాస నాయకులు జలగం శేఖర్, బొమ్మకల్ గ్రామ పార్టీ అధ్యక్షులు రెడ్డబోయిన గంగాధర్ ,బావోజీ తండా తెరాస అధ్యక్షులు బానోత్ శ్రీనివాస్, బానోత్ హర్య, జాటోత్ శంకర్,బోదేపల్లి అశోక్, ధరావత్ వెంకన్న, జాటోత్ సీతారాం, భూక్యా రూప్లా,బిల్యా, ధరావత్ భీమా, ఎర్రసాని సమ్మయ్య, బానోత్ శంకర్, రాపోలు దేవేందర్, బానోత్ కిష్ణ,బానోత్ కిషన్, భూక్యా శ్రీనివాస్,ధరవత్ కొబ్లా, ధరావత్ భీముడు తదితరులు పాల్గొన్నారు.

వివిధ పరిశుభ్రత కార్యకలాపాల ద్వారా ప్రత్యేక స్వచ్ఛత ఉద్యమం 2.0ని పాటిస్తోన్న గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ

న్యూఢిల్లీ, అక్టోబర్ 25:2 అక్టోబర్ నుండి 31 అక్టోబర్, 2022 వరకు అవుట్‌స్టేషన్ కార్యాలయాలు, అటాచ్డ్/సబార్డినేట్ ఆఫీసులలో కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక స్వచ్ఛత ఉద్యమం 2.0 చేపట్టింది. ఇందులో భాగంగా కేంద్ర గిరిజన వ్యవహారాల మంత్రి శ్రీ అర్జున్ ముండా న్యూఢిల్లీ పార్లమెంట్ స్ట్రీట్‌లోని జీవన్ తారా భవనం, మరియు జాతీయ గిరిజన పరిశోధనా సంస్థలో గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ కార్యాలయాలు మరియు విభాగాలను తనిఖీ చేశారు.

కేంద్ర గిరిజన వ్యవహారాల మంత్రి శ్రీఅర్జున్ ముండా తన మంత్రిత్వ శాఖలోని వివిధ కార్యాలయాలను సందర్శించిన సందర్భంగా కార్యక్రమంలో భాగంగా చేపట్టిన పలు చర్యలను కూడా సమీక్షించారు.

గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ కార్యదర్శి శ్రీ అనిల్ కుమార్ ఝా మరియు గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ అధికారులు మరియు సిబ్బంది కూడా కార్యక్రమంలో చురుకుగా పాల్గొన్నారు.

గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ కార్యదర్శి జీవన్ తారా భవనం మరియు జాతీయ గిరిజన పరిశోధనా సంస్థలోని మంత్రిత్వ శాఖ సబార్డినేట్ డివిజనల్ కార్యాలయాలను సందర్శించారు.

మంత్రిత్వ శాఖ చేస్తున్న పాత రికార్డుల తొలగింపు మరియు డిజిటలైజేషన్ కసరత్తుల ప్రక్రియను కార్యదర్శి సమీక్షించారు. రికార్డు గదిని తనిఖీ చేసి అధికారిక విధానాల ప్రకారం తొలగించబడ్డ ఫైళ్లు, రికార్డులను పరిశీలించారు.

ఈ కార్యక్రమం కార్యాలయాల్లో పరిశుభ్రత మరియు ఫిర్యాదులు, వీఐపీ రిఫరెన్స్ మరియు పార్లమెంటరీ సమస్యల పెండింగ్‌ను తగ్గించడం లక్ష్యంగా పెట్టుకుంది.

దేశవ్యాప్తంగా విస్తరించి ఉన్న ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలు, అనుబంధ కార్యాలయాలతో సహా 300 కంటే ఎక్కువ ప్రాంగణాల్లో ఈ కార్యక్రమం జరిగింది.

ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలకు చెందిన గిరిజన విద్యార్థులు స్వచ్ఛ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొన్నారు.

అధికారులు మరియు సిబ్బందికి పరిశుభ్రమైన పని వాతావరణాన్ని అందించడం గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ లక్ష్యంగా పెట్టుకుంది. ప్రభుత్వ శాఖలలో పరిశుభ్రత గురించి ప్రభుత్వ అధికారులకు అవగాహన కల్పించడం లక్ష్యంగా ఈ అవగాహన డ్రైవ్ నిర్వహించబడుతోంది.

ఉత్తర్ ప్రదేశ్‌లోని అయోధ్యలో భగవాన్ శ్రీ రాముని ప్రతీక్ స్వరూప్‌కి రాజ్యాభిషేకం చేసిన ప్రధాన మంత్రి

న్యూఢిల్లీ, అక్టోబర్ 25:దీపావళి సందర్భంగా ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ నిన్న ఉత్తర్ ప్రదేశ్‌లోని అయోధ్యలో భగవాన్ శ్రీ రాముని ప్రతీక్ స్వరూప్‌కి రాజ్యాభిషేకం నిర్వహించారు. న్యూ ఘాట్, సరయూ నది వద్ద ప్రధాన మంత్రి ఆరతిని వీక్షించారు. వేదిక వద్దకు చేరుకున్న ప్రధానమంత్రి సాధుసంత్ లతో సమావేశమై వారితో సంభాషించారు.

సమావేశాన్ని ఉద్దేశించి ప్రధాన మంత్రి ప్రసంగిస్తూ, శ్రీ రామలలా, రాజ్య అభిషేకల దర్శన భాగ్యం శ్రీ రాముడి ఆశీస్సులతోనే సాధ్య మని అన్నారు. మనలో భగవాన్ శ్రీ రాముడు విలువలు, ఆదర్శాలను మరింత బలోపేతం చేస్తాయని అన్నారు. అతని అభిషేకంతో, భగవంతుడు శ్రీరాముడు చూపిన మార్గం మరింత స్పష్టమవుతుంది. అయోధ్య జీ కణంలో, మేము అతని తత్వాన్ని చూస్తాము "అని ప్రధాన మంత్రి అన్నారు. "ఈ తత్వం అయోధ్యలోని రామ్ లీలా, సరయూ ఆరతి, దీపోత్సవం, రామాయణంపై పరిశోధన, అధ్యయనం ద్వారా ప్రపంచమంతటా వ్యాపించింది" అని శ్రీ మోదీ తెలిపారు.భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లు పూర్తి చేసుకున్న తరుణంలో ఈ దీపావళి వచ్చిందని, మనం ఆజాదీ కా అమృత్ మహోత్సవ్‌ను జరుపుకుంటున్నామని ప్రధాని అన్నారు. ఈ ఆజాదీ కా అమృత్ కాల్‌లో, శ్రీ రాముడి వంటి సంకల్పమే దేశాన్ని కొత్త శిఖరాలకు తీసుకెళ్తుంది. సబ్‌కా సాథ్ సబ్‌కా వికాస్ స్ఫూర్తిని, సబ్‌కా విశ్వాస్, సబ్‌కా ప్రయాస్ సూత్రాలను శ్రీరాముని మాటలు, ఆలోచనలలో, అతని పాలనలో, అతని పరిపాలనలో కనుగొనవచ్చని ప్రధాన మంత్రి అన్నారు. "భగవంతుడు శ్రీరాముని సూత్రాలు అభివృద్ధి చెందిన భారతదేశ ఆకాంక్షలు. ఇది చాలా కష్టమైన లక్ష్యాలను సాధించడానికి స్ఫూర్తిని అందించే లైట్‌హౌస్ లాంటిది" అని ప్రధాని తెలిపారు.

ఈ సంవత్సరం ఎర్రకోట నుండి 'పంచ్ ప్రాణ్' గురించి తాను చేసిన ఉద్బోధను గుర్తుచేసుకుంటూ, ప్రధాన మంత్రి, "'పంచప్రాణ్' శక్తి పౌరుల కర్తవ్య భావనతో ముడిపడి ఉంది. "ఈ రోజు, పవిత్ర నగరమైన అయోధ్యలో, ఈ శుభ సందర్భంగా, మన తీర్మానానికి మనల్ని మనం పునరంకితం చేసుకోవాలి, రాముడి నుండి నేర్చుకోవాలి" అని ఆయన అన్నారు. 'మర్యాద పురుషోత్తముడు'ని గుర్తు చేసుకుంటూ, 'మర్యాద' మనకు అలంకారాన్ని నేర్పుతుంది, గౌరవం ఇవ్వడం నేర్పుతుంది. కర్తవ్యమని నొక్కి చెప్పే సెంటిమెంట్‌ని కూడా బోధిస్తుంది. భగవంతుడు రాముడిని కర్తవ్యాల సజీవ స్వరూపంగా పేర్కొంటూ, తన పాత్రలన్నింటిలో శ్రీరాముడు ఎల్లప్పుడూ తన విధులకు అత్యంత ప్రాధాన్యతనిస్తాడని అన్నారు. "రాముడు ఎవ్వరినీ వదిలిపెట్టడు, రాముడు తన విధులకు దూరంగా ఉండడు. కాబట్టి మన హక్కులు మన విధుల ద్వారా స్వయంచాలకంగా సాకారం అవుతాయని భావించే భారతీయ భావనకు శ్రీ రాముడు ప్రాతినిధ్యం వహిస్తున్నాడు", అని ప్రధాన మంత్రి వివరించారు. భారత రాజ్యాంగం అసలు ప్రతిలో రాముడు, సీత, లక్ష్మణుడి ప్రతిచిత్రం ఉందని ప్రధాన మంత్రి అన్నారు. రాజ్యాంగంలోని అదే పేజీ ప్రాథమిక హక్కుల గురించి మాట్లాడుతుంది. ఒకవైపు రాజ్యాంగం ప్రాథమిక హక్కులకు హామీ ఇస్తుండగా, అదే సమయంలో భగవాన్ శ్రీరాముడి రూపంలో విధుల పట్ల శాశ్వతమైన సాంస్కృతిక అవగాహన ఉందని ఆయన అన్నారు.

మన వారసత్వం గొప్పతనాన్ని, బానిస మనస్తత్వాన్ని పారద్రోలే 'పంచప్రాన్'లను ప్రస్తావిస్తూ, తల్లిని, మాతృభూమిని కూడా స్వర్గానికి మించి ఉంచడం ద్వారా శ్రీరాముడు కూడా మనల్ని ఈ మార్గంలో నడిపించాడని ప్రధాన మంత్రి అన్నారు. రామమందిరం, కాశీ విశ్వనాథ్, కేదార్‌నాథ్, మహాకాల్ లోక్‌ల ఉదాహరణలను తెలియజేస్తూ, భారతదేశం గర్వించదగిన ప్రార్థనా స్థలాలను ప్రభుత్వం పునరుద్ధరించిందని ప్రధాని వ్యాఖ్యానించారు. భగవాన్ శ్రీరాముడి ఉనికిని ప్రజలు ప్రశ్నించే సమయాన్ని గుర్తుచేసుకున్న ప్రధాని, "మేము ఈ న్యూనతా భావాన్ని విచ్ఛిన్నం చేసాము, గత ఎనిమిదేళ్లలో భారతదేశ తీర్థయాత్రల అభివృద్ధి గురించి సమగ్ర దృక్పథాన్ని ముందుకు తెచ్చాము. అయోధ్యలో వేల కోట్లతో ప్రాజెక్టులు కొనసాగుతున్నాయని ప్రధాని తెలిపారు. రోడ్ల అభివృద్ధి నుండి ఘాట్‌లు, కూడళ్ల సుందరీకరణ వరకు కొత్త రైల్వే స్టేషన్ ప్రపంచ స్థాయి విమానాశ్రయం వంటి మౌలిక సదుపాయాల మెరుగుదల వరకు, పెరిగిన కనెక్టివిటీ, అంతర్జాతీయ పర్యాటకం నుండి మొత్తం ప్రాంతం అపారమైన ప్రయోజనాలను పొందుతుందని ప్రధాన మంత్రి వ్యాఖ్యానించారు. అలాగే రామాయణ్ సర్క్యూట్ అభివృద్ధికి పనులు జరుగుతున్నాయని తెలియజేశారు.

సాంస్కృతిక పునరుజ్జీవనం సామాజిక, అంతర్జాతీయ కోణాలను ప్రధాన మంత్రి ప్రధానంగా ప్రస్తావించారు. నిషాద్ రాజ్ పార్క్ శృంగ్‌వేర్‌పూర్ ధామ్‌లో అభివృద్ధి జరుగుతోంది ఇందులో 51 అడుగుల ఎత్తైన శ్రీరాముడు, నిషాద్ రాజ్‌ల కాంస్య విగ్రహం ఉంటుంది. సమానత్వం, సామరస్య సంకల్పంతో మనల్ని బంధించే రామాయణ సందేశాన్ని అందరినీ కలుపుకుపోయేలా ఈ విగ్రహం సందేశాన్నిస్తుందని ఆయన అన్నారు. అయోధ్యలోని 'క్వీన్ హియో మెమోరియల్ పార్క్' అభివృద్ధి గురించి ప్రధాన మంత్రి ప్రస్తావిస్తూ, ఈ పార్క్ భారతదేశం, దక్షిణ కొరియాల మధ్య అంతర్జాతీయ సంబంధాలను బలోపేతం చేసే మాధ్యమంగా పని చేస్తుందని అన్నారు. ఆధ్యాత్మిక పర్యాటకం విషయంలో రామాయణ ఎక్స్‌ప్రెస్ రైలు సరైన దిశలో ఒక అడుగు అని కూడా ప్రధాన మంత్రి పేర్కొన్నారు. "అది ఛార్ధామ్ ప్రాజెక్ట్ అయినా, బుద్ధ సర్క్యూట్ అయినా ప్రసాద్ స్కీమ్ కింద అభివృద్ధి ప్రాజెక్టులు అయినా, ఈ సాంస్కృతిక పునరుజ్జీవనం నవ భారతదేశం సమగ్ర అభివృద్ధికి శుభారంభం" అని ప్రధాన మంత్రి వ్యాఖ్యానించారు.

భారతదేశం గొప్ప సాంస్కృతిక వారసత్వానికి అయోధ్య ప్రతిబింబం అని ప్రధాన మంత్రి నొక్కిచెప్పారు. రాముడు అయోధ్యకు యువరాజు అయినప్పటికీ, ఆయన ఆరాధన యావత్ దేశానికి చెందుతుందని అన్నారు. ఆయన స్ఫూర్తి, ఆయన తపస్సు, ఆయన మార్గం, ప్రతి దేశస్థుడికీ ఉంటుంది. శ్రీరాముని ఆదర్శాలను పాటించడం భారతీయులమైన మనందరి కర్తవ్యం. ఆయన ఆశయాలను నిరంతరం జీవించాలని, వాటిని జీవితంలో అన్వయించుకోవాలని అన్నారు. ఈ పవిత్ర నగరానికి ప్రతి ఒక్కరినీ స్వాగతించడం, నగరాన్ని పరిశుభ్రంగా ఉంచడం అనే విధులను అయోధ్య ప్రజలకు ప్రధాన మంత్రి గుర్తు చేసారు. మన కర్తవ్యాన్ని గుర్తు చేసేలా అయోధ్య 'కర్తవ్య నగరి'గా అభివృద్ధి చెందాలని ఆయన ముగించారు. అంతకుముందు, ప్రధానమంత్రి భగవాన్ శ్రీ రాంలాలా విరాజమానుని దర్శనం, పూజలు నిర్వహించి, శ్రీ రామజన్మభూమి తీర్థ క్షేత్ర స్థలాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఉత్తరప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ శ్రీమతి ఆనందీబెన్ పటేల్, ముఖ్యమంత్రి శ్రీ యోగి ఆదిత్యనాథ్, మహంత్ నృత్య గోపాలదాస్ జి మహరాజ్ తదితరులు పాల్గొన్నారు.

వ్యాసరచన పోటీలను ప్రారంభించిన ఏఆర్ అడిషనల్ డీసీపీ

ఖమ్మం, అక్టోబర్ 25: (నేటినిజం ప్రతినిధి): పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం (పోలీసు ఫ్లాగ్ డే) సందర్భంగా పోలీస్ కమిషనర్ విష్ణు యస్.వారియర్ సూచనల మేరకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బందికి, పోలీస్ అధికారులకు వ్యాస రచన పోటీలను నిర్వహించారు. పోలీస్ శిక్షణ కేంద్రం (సీటీసీ)లో నిర్వహించిన ఈ వ్యాసరచన పోటీలను ఏఆర్ అడిషనల్ డీసీపీ కుమారస్వామి ప్రారంభించారు.

1. పౌరుల మన్ననలు పొందటానికి పోలీసులు చేయవలసిన కృషి..
2. సమర్ధవంతమైన పోలీసింగ్ లో మహిళ పోలీసుల పాత్ర..

అనే రెండు కెటగిరి అంశాలపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. కానిస్టేబుల్ నుంచి ఏఎస్సై వరకు ఎస్సై నుంచి పై సిఐ/ఆర్ఐ రెండు క్యాటగిరిలో పోలీస్ అధికారులు ఈ పోటీలలో పాల్గొన్నారు.

కార్యక్రమంలో ఏసీపీ వెంకటస్వామి, ఆర్ఐలు రవి, శ్రీనివాస్, శ్రీశైలం, సీఐ సాంబరాజు, పాల్గొన్నారు.

నల్ల తామర పురుగును నిర్ధారించిన అధికారులు

ఖమ్మం, అక్టోబర్ 25: (నేటినిజం ప్రతినిధి): కొణిజర్ల మండలం సింగరాయపాలెంలో తొలిసారిగా పలువురి రైతులకు చెందిన మిర్చి తోటల్లో మంగళవారం మండల వ్యవసాయ అధికారులు నల్ల తామర పురుగును గుర్తించి నిర్ధారించారు. వేలాది రూపాయలు ఖర్చు చేసి సాగు చేసిన మిర్చి ఇప్పటికే పలు రకాల ఒడిదుడుకులు ఎదుర్కొంది. ఓవైపు గుబ్బ తెగులు, కొమ్మకుళ్ళుడు, వేరుకుళ్ళుడుతో మిర్చి తోటలు చనిపోయే స్థితికి రాగా రకరకాల రసాయనిక, ఇతర ఎరువులు, మందులు వాడి నియంత్రించుకోగలిగారు. మరో 10-15 రోజుల్లో కాపుదశకు వస్తుందనుకున్న మిర్చి పైరులో నల్ల తామరాశించడంతో రైతాంగానికి ఏం చేయాలో పాలు పోని పరిస్థితి నెలకొంది. గత ఏడాది వేలాది రూపాయల విలువ చేసే మందులు పిచికారి చేసినప్పటికీ రైతాంగం నల్లతామరను నివారించలేకపోయారు. కొంతమంది రైతులకు చెందిన మిరప తోటలో కనీసం ఒక్క క్వింటా కూడా చేతికి రాని దుస్థితి నెలకొంది. మళ్లీ అదే పునరావృత్తం అయితే ఏం చేయాలోనని రైతులు తీవ్ర నిరాశ నిస్పృహలో కొట్టుమిట్టాడుతున్నారు.

వివిధ పరిశుభ్రత కార్యకలాపాల ద్వారా ప్రత్యేక స్వచ్ఛత ఉద్యమం 2.0ని పాటిస్తోన్న గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ

న్యూఢిల్లీ, అక్టోబర్ 25:2 అక్టోబర్ నుండి 31 అక్టోబర్, 2022 వరకు అవుట్‌స్టేషన్ కార్యాలయాలు, అటాచ్డ్/సబార్డినేట్ ఆఫీసులలో కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక స్వచ్ఛత ఉద్యమం 2.0 చేపట్టింది. ఇందులో భాగంగా కేంద్ర గిరిజన వ్యవహారాల మంత్రి శ్రీ అర్జున్ ముండా న్యూఢిల్లీ పార్లమెంట్ స్ట్రీట్‌లోని జీవన్ తారా భవనం, మరియు జాతీయ గిరిజన పరిశోధనా సంస్థలో గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ కార్యాలయాలు మరియు విభాగాలను తనిఖీ చేశారు.

కేంద్ర గిరిజన వ్యవహారాల మంత్రి శ్రీఅర్జున్ ముండా తన మంత్రిత్వ శాఖలోని వివిధ కార్యాలయాలను సందర్శించిన సందర్భంగా కార్యక్రమంలో భాగంగా చేపట్టిన పలు చర్యలను కూడా సమీక్షించారు.

గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ కార్యదర్శి శ్రీ అనిల్ కుమార్ ఝా మరియు గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ అధికారులు మరియు సిబ్బంది కూడా కార్యక్రమంలో చురుకుగా పాల్గొన్నారు.

గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ కార్యదర్శి జీవన్ తారా భవనం మరియు జాతీయ గిరిజన పరిశోధనా సంస్థలోని మంత్రిత్వ శాఖ సబార్డినేట్ డివిజనల్ కార్యాలయాలను సందర్శించారు.

మంత్రిత్వ శాఖ చేస్తున్న పాత రికార్డుల తొలగింపు మరియు డిజిటలైజేషన్ కసరత్తుల ప్రక్రియను కార్యదర్శి సమీక్షించారు. రికార్డు గదిని తనిఖీ చేసి అధికారిక విధానాల ప్రకారం తొలగించబడ్డ ఫైళ్లు, రికార్డులను పరిశీలించారు.

ఈ కార్యక్రమం కార్యాలయాల్లో పరిశుభ్రత మరియు ఫిర్యాదులు, వీఐపీ రిఫరెన్స్ మరియు పార్లమెంటరీ సమస్యల పెండింగ్‌ను తగ్గించడం లక్ష్యంగా పెట్టుకుంది.దేశవ్యాప్తంగా విస్తరించి ఉన్న ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలు, అనుబంధ కార్యాలయాలతో సహా 300 కంటే ఎక్కువ ప్రాంగణాల్లో ఈ కార్యక్రమం జరిగింది.ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలకు చెందిన గిరిజన విద్యార్థులు స్వచ్ఛ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొన్నారు.అధికారులు మరియు సిబ్బందికి పరిశుభ్రమైన పని వాతావరణాన్ని అందించడం గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ లక్ష్యంగా పెట్టుకుంది. ప్రభుత్వ శాఖలలో పరిశుభ్రత గురించి ప్రభుత్వ అధికారులకు అవగాహన కల్పించడం లక్ష్యంగా ఈ అవగాహన డ్రైవ్ నిర్వహించబడుతోంది.



సైబర్ నేరాల అవగాహన కోసం అందుబాటులో సీపీ

ఖమ్మం, అక్టోబర్ 25: (నేటినిజం ప్రతినిధి): సైబర్ నేరాల అవగాహన కోసం 27 వ తేదిన ఖమ్మం పోలీస్ కమిషనర్ విష్ణు యస్. వారియర్ మధ్యాహ్నం 12 గంటల నుండి 1:00 గంటల వరకు సైబర్ నేరాలకు సంబంధించిన సందేహాల నివృత్తి చేసుకునేందుకు సైబర్ సెల్ నెంబర్ 7901144702 లో అందుబాటులో వుంటారు.

ప్రస్తుత పరిస్థితులలో సైబర్ నేరాల బారిన పడకుండా తీసుకొవల్సిన జాగ్రత్తలపై ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమాన్ని జిల్లా ప్రజలు, విద్యార్థులు, యువతి యువకులు సద్వినియోగం చేసుకొవాలి. పోలీస్ కమిషనర్ విష్ణు యస్.వారియర్ తెలిపారు.

విహారయాత్రలో విషాదం..బొగత జలపాతంలో మునిగి యువకుడు మృతి

అమరావతి: అక్టోబర్ 25: ములుగు జిల్లా వాజేడు మండలం చీకుపల్లి బోగత జలపాతం లో నీట మునిగి యువకుడు మృతి చెందాడు. ఆంధ్రప్రదేశ్ విజయవాడ ఉయ్యూరు గ్రామానికి చెందిన అనిల్ కృష్ణ (25) అనే యువకుడు హైదరాబాదులోని గచ్చిబౌలి ప్రాంతంలో ఓ ప్రైవేటు కంపెనీలో పని చేస్తున్నాడు.. ఆ కంపెనీలో పని చేస్తున్న వారు అందరూ ఫ్రెండ్స్ తో కలిసి ములుగు జిల్లా వాజేడు మండలం చీకుపల్లి బోగత జలపాతానికి విహారయాత్రకు వచ్చారు. జలపాతలో జలకాలాడుతుండగా ప్రమాదవశాత్తు కాలుజారి జలపాతం నీటిలో పడిపోవడంతో నీట మునిగిన యువకుడు విపరీతంగా నీళ్లు తాగడంతో ప్రాణాపాయ స్థితికి చేరుకున్నాడు. అది గమనించిన తోటి స్నేహితులు హుటాహుటిన వాజేడు వైద్యశాలకు తరలించారు. అక్కడి వైద్యులు పరీక్షించి మార్గమధ్యలోనే మృతి చెందినట్లు తెలిపారు. తోటి స్నేహితుడు తమతో కలిసి బొగత జలపాతం సందర్శనకు వచ్చి మృతి చెందడంతో మిత్రులందరు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. బొగత జలపాతం లోయలో నీట మునిగి యువకుడు మృతి చెందిన సంఘటన తెలుసుకున్న వాజేడు ఎస్సై హరీష్ అక్కడికి చేరుకొని ప్రమాద వివరాలు సేకరించారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ఏటూరు నాగారం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

జెడ్పీ హెచ్ఎస్ బాలికల హైస్కూల్లో సూర్యగ్రహణంపై అవగాహన

రాజన్న సిరిసిల్ల, అక్టోబర్ 25: (నేటినిజం ప్రతినిధి): వేములవాడ పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఉపాధ్యాయులు సూర్యగ్రహణం పై అవగాహన కల్పించారు . ఆకాశంలో ఏర్పడే అద్భుతమైన సూర్యగ్రహణం ను విద్యార్థులు సోలార్ ఫింటర్ ల సహాయం తొ వీక్షించి కొత్త అనుభూతి ని పొందారు. జన విజ్ఞాన వేదిక వారు ఈ పాఠశాల లో ని విద్యార్థుల కు సోలార్ ఫింటర్ లను ఉచితంగా పంపిణి చేశారు.. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి.సుహాసిని మాట్లాడుతు.. విద్యార్థులు గ్రహనాలను ప్రత్యక్షం గా చూడటం వల్ల వారి లో శాస్త్రీయ దృక్పథం పెరుగుతుంద ని, అన్నారు.. కార్యక్రమం లో సైన్స్ ఉపాధ్యాయులుబొజ్జ కృష్ణ, బాలరాజు, లక్ష్మి, రాధికా గ్రహణం గురించి పూర్తి వివరాల ను విద్యార్థుల కు తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు .



ఆయుష్ రంగంలో సహకారం కోసం ఆయుష్ మంత్రిత్వ శాఖ గిరిజన వ్యవహారాల శాఖల మధ్య అవగాహన ఒప్పందం

న్యూఢిల్లీ, అక్టోబర్ 25:దేశవిదేశాల్లో 7వ ఆయుర్వేద దినోత్సవం ఈ రోజు ఘనంగా జరిగింది. ప్రజలందరికి ఆయుర్వేద వైద్యం ప్రయోజనాలు తెలియజేసి ఆయుర్వేద వైద్య విధానానికి మరింత ప్రచారం కల్పించేందుకు ఈ ఏడాది ఆయుర్వేద దినోత్సవాన్ని "హర్ దిన్ హర్ ఘర్ ఆయుర్వేదం" అనే ఇతివృత్తంతో నిర్వహించారు. ఆయుర్వేద దినోత్సవం సందర్భంగా ఆరు వారాల పాటు దేశవ్యాప్తంగా నిర్వహించిన కార్యక్రమాల్లో ప్రజలు ఉత్సాహంగా పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఆయుష్ మంత్రిత్వ శాఖ దాదాపు 25 కేంద్ర ప్రభుత్వ మంత్రిత్వశాఖలు , విదేశాంగ శాఖ సహకారంతో దేశం వివిధ ప్రాంతాలు, విదేశాల్లో ఉన్న భారత రాయబార కార్యాలయాలు, మిషన్లలో ఆయుర్వేద దినోత్సవాన్ని నిర్వహించింది. ఆయుష్ మంత్రిత్వ శాఖ 5000 కి పైగా కార్యక్రమాలు నిర్వహించింది.

ఆయుర్వేద దినోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో గిరిజన వ్యవహారాల మంత్రి శ్రీ అర్జున్ ముండా, ఆయుష్ మంత్రి శ్రీ సర్బానంద సోనోవాల్, విదేశీ వ్యవహారాలు మరియు సాంస్కృతిక శాఖ సహాయ మంత్రి శ్రీమతి మీనాక్షి లేఖి, ఆయుష్ శాఖ సహాయ మంత్రి శ్రీ డా. ముంజ్‌పరా మహేంద్రభాయ్ కాలుభాయ్, ఆయుష్ మంత్రిత్వ శాఖ కార్యదర్శి శ్రీ వైద్య రాజేష్ కోటేచా,; గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ కార్యదర్శి శ్రీ అనిల్ కుమార్ ఝా, ఆయుష్ మంత్రిత్వ శాఖ ప్రత్యేక కార్యదర్శి శ్రీ ప్రమోద్ కుమార్ పాఠక్ ంఎంఎం డైరెక్టర్ ప్రొఫెసర్ తనూజా మనోజ్ నేసరి మరియు విదేశీ రాయబార కార్యాలయాల ప్రతినిధులు ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఏర్పాటైన కార్యక్రమంలో మాట్లాడిన శ్రీ సర్బానంద సోనోవాల్ ఆయుర్వేదాన్ని వ్యాధుల నివారణ శాస్త్రంగా వర్ణించారు. ఆయుర్వేదం పురాతనమైన విజ్ఞాన శాస్త్రం అని పేర్కొన్నారు. భారతదేశానికి చెందిన పరిశోధన మండళ్లు ఆయుష్ రంగంలో కొన్ని పరిశోధనలు చేపట్టాయని శ్రీ సర్బానంద సోనోవాల్ తెలిపారు. ఆయుర్వేద వైద్యానికి మరింత ప్రచారం కల్పించి వైద్య ప్రయోజనాలను ప్రజలకు అందించే లక్ష్యంతో ' హర్ దిన్ హర్ ఘర్' పేరిట ప్రచార కార్యక్రమాన్ని చేపట్టామని మంత్రి తెలిపారు. ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ నాయకత్వంలో ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలు ఆయుర్వేద వైద్యానికి అంతర్జాతీయ గుర్తింపు లభించేలా చేసాయని శ్రీ సర్బానంద సోనోవాల్ తెలిపారు.

శ్రీ అర్జున్ ముండా మాట్లాడుతూ "ఆయుర్వేదం భారతదేశ ప్రాచీన సంప్రదాయం మరియు సంపద. అడవుల్లో నివసించే ప్రజల సహకారంతో ఆయుర్వేదాన్ని మరింత అభివృద్ధి చేయవచ్చు. ఆయుర్వేదం మాత్రమే జబ్బుపడిన తర్వాత చికిత్స అందించకుండా వ్యాధి నివారణ అంశానికి ప్రాధాన్యత ఇస్తుంది" అని అన్నారు.

.ఆయుష్ మంత్రిత్వ శాఖ దేశంలో ఆయుష్ ఆరోగ్య వ్యవస్థను వేగవంతం చేసిందని, ప్రస్తుతం 30 దేశాల్లో ఆయుర్వేదానికి గుర్తింపు ఉందని డాక్టర్ ముంజ్‌పరా మహేంద్రభాయ్ కాళూభాయ్ అన్నారు. ప్రస్తుతం ఆయుష్ లావాదేవీలు 18.1 బిలియన్ డాలర్ల వరకు జరుగుతున్నాయని అని ఆయన తెలియజేశారు.

శ్రీమతి మీనాక్షి లేఖి మాట్లాడుతూ "మన పూర్వీకుల శాస్త్రాన్ని గుర్తించి గౌరవించాల్సిన సమయం ఇది. 5000 సంవత్సరాలకు పైగా చరిత్ర కలిగిన పురాతనమైన ఒక శాస్త్రాన్ని ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ పర్యవేక్షణలో ఆయుర్వేద దినోత్సవం సందర్భంగా జరుపుకుంటారు. శ్రీ నరేంద్ర మోదీ ఆయుర్వేద శాస్త్రానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారు. ఇటీవల కాలంలో ఈ రంగానికి మరింత ప్రాధాన్యత పెరిగింది." అని అన్నారు.

ఆయుర్వేద దినోత్సవం సందర్భంగా గత 6 వారాల పాటు వివిధ సంస్థలు నిర్వహించిన వివిధ కార్యక్రమాల్లో పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారని ప్రొఫెసర్ తనూజ నేసరి తెలియజేశారు. 1.7 కోట్ల మందికి పైగా ప్రజలు 'ఐ సపోర్ట్ ఆయుర్వేదం' ప్రచారానికి మద్దతు తెలిపారని, కార్యక్రమాల్లో , 56 లక్షల మందికి పైగా ప్రజలు పాల్గొన్నారని ప్రొఫెసర్ తనూజ నేసరి తెలియజేశారు. గిరిజన అభివృద్ధి.రెండు మంత్రిత్వ శాఖల మధ్య సహకారం, కలయిక మరియు సమ్మేళనం అంశాలపై ఆయుష్ మంత్రిత్వ శాఖ మరియు గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ అవగాహన కుదిరింది. గిరిజన సంస్కృతి వారసత్వ పరిరక్షణ, అభివృద్ధికి గల అంశాలను గుర్తించేందుకు సామర్థ్య అభివృద్ధి రంగాల్లో కలిసి పనిచేసే విధంగా రెండు మంత్రిత్వ శాఖలు అవగాహన ఒప్పందంపై సంతకం చేశాయి. .

ఈ సందర్భంగా 'ది ఆయుర్వేదిక్ ఫార్మాకోపియా ఆఫ్ ఇండియా', 'ది ఆయుర్వేదిక్ ఫార్ములరీ ఆఫ్ ఇండియా' పుస్తకాన్ని విడుదల చేశారు. ఔషధ మొక్కల ఆరోగ్య ప్రయోజనాల గురించి అవగాహన కల్పించేందుకు, ఆయుష్ మంత్రిత్వ శాఖ అశ్వగంధ - ఆరోగ్య ప్రమోటర్‌పై జాతుల-నిర్దిష్ట జాతీయ ప్రచార కార్యక్రమాన్నిప్రారంభించింది. లఘు వీడియో పోటీల్లో మొదటి బహుమతిగెల్చుకున్న విజేతలను కేంద్ర ఆయుష్ మంత్రి మరియు ఇతర ప్రముఖులు సత్కరించారు

బ్లూకోట్, రక్షక్ సిబ్బంది ప్రక్షాళన.. జనం మెచ్చేలా పనిచేయాలి : ఎస్పీ పరమేశ్వర్ రెడ్డి

తిరుపతి, అక్టోబర్ 25:బ్లూ కోట్, రక్షక్ సిబ్బందిని ప్రక్షాలన కార్యక్రమాన్ని ఎస్పీ పరమేశ్వర్ రెడ్డి శ్రీకారం చుట్టారు. గత కొద్ది సంవత్సరాలుగా ఇక్కడే పాతుకుపోయిన వారిని ప్రక్షాలన చేశారు. పనిచేస్తున్న వారి పనితీరును బట్టి వారికి పోలీస్ స్టేషన్ వారిగా కేటాయించారు. విధి నిర్వహణలో అలసత్వం వహించిన సిబ్బందిపై కఠినంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించి వారికి పోస్టింగ్ కేటాయించారు. అంతేకాకుండా గతంలో జరిగిన ఫిర్యాదులు, ఆరోపణలు కూడా పరిశీలనలో ఉన్నాయని తెలిపారు. అలాగే బ్లూ కోట్, రక్షక్ సిబ్బంది నిరంతరం ప్రజల్లో తిరుగుతూ పోలీస్ శాఖ ఇమేజ్‌ని పెంచాలని సూచించారు. పోలీసులకు సిబ్బంది మూల స్తంభాలని తెలియజేశారు.. అందరూ సమిష్టిగా క్రమశిక్షణతో విధులు నిర్వహించాలన్నారు. పోలీస్ స్టేషన్ అనుసంధానంలో ఉంటూ నిబద్ధతతో పనిచేయాలని కోరారు.. నగరంలో ఎక్కడపడితే అక్కడ పార్కింగ్ చేసి విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని, నిరంతరం ప్రజల్లో తిరుగుతూ వారికి తాము ఉన్నామని భరోసా కల్పించాలన్నారు. ప్రజల వద్ద చిన్న, చిన్న వ్యాపారస్తుల వద్ద అవినీతికి పాల్పడినట్లు- తెలిస్తే సహించేది లేదని హెచ్చరించారు. ప్రజలు కూడా చైతన్యవంతులయ్యారని ప్రజల నుండి కూడా నేరుగా ఫిర్యాదు చేసిన కూడా వెంటనే స్పందించి తగు చర్యలు తీసుకుంటామన్నారు. పనితీరు మార్చుకుని ప్రజల్లో శభాష్ అనిపించేలా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ లా అండ్ ఆర్డర్ కులశేఖర్, -కె-మ్ అదనపు ఎస్పి విమల కుమారి, అదనపు ఎస్పి అడ్మిన్ సుప్రజ, స్పెషల్ బ్రాంచ్ డీఎస్పీలు వెంకటరమణ, చంద్రశేఖర్, వేస్ట్ డీఎస్పీ నర్సప్ప, ఈస్ట్ డీఎస్పీ మురళీకృష్ణ, కమాండ్ కంట్రోల్ డిఎస్పి కొండయ్య, ట్రాఫిక్ డిఎస్పి వన్ కాటమరాజు, విజయ శేఖర్, దిశ పోలీస్ స్టేషన్ డిఎస్పి రామరాజు పాల్గొన్నారు.

ప్రాథమిక దశలోనే క్యాన్సర్‌ను గుర్తించాలి : ఆర్టీసీ ఎండీ సజ్జనార్

హైదరాబాద్, అక్టోబర్ 25:ప్రాథమిక దశలోనే క్యాన్సర్‌ను గుర్తిస్తే తొందరగా నయం చేయవచ్చని, క్యాన్సర్ బాధితుల్లో మనస్థైర్యాన్ని పెంపొందిచాల్సిన అవసరం ఉందని టీ-ఎస్ ఆర్టీసీ ఎండీ సజ్జనార్ అన్నారు. మంగళవారం ప్రపంచ రొమ్ము క్యాన్సర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.

స్వస్తవ క్యాన్సర్ కేర్, రోటరీ డిస్ట్రిక్ట్-3150, హార్ట్‌రాక్ కేర్ సంయుక్త ఆధ్వర్యంలో దోమలగూడలోని ఏవీ కళాశాల విద్యార్థులతో కలిసి కళాశాల ప్రాంగణం నుంచి ట్యాంక్‌బండ్ వరకు అవగాహన నడకను ఆయన జెండాను ఊపి ప్రారంభించారు.

ఈ సందర్భంగా వీసీ సజ్జనార్ మాట్లాడుతూ.. ప్రస్తుతం వయసుతో నిమిత్తం లేకుండా ఎంతో మంది క్యాన్సర్ బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. క్యాన్సర్ వచ్చిందని తెలియగానే చాలా మంది మానసికంగా కృంగిపోతున్నారని, అలాంటి వారికి తోడుగా నిలువాలని సూచించారు.

రొమ్ము క్యాన్సర్‌పై టీఎ-స్ ఆర్టీసీ సంస్థ తరపున రోటరీ క్లబ్, స్వస్తవ క్యాన్సర్ కేర్ సంస్థలతో కలిసి ఆర్టీసీ బస్టాండ్‌లు, బస్టాప్‌లు, డిపోలలో హోర్డింగ్‌లు, ఫ్లెక్సీలు ఏర్పాటు- చేసి ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పిస్తామని తెలిపారు.

సిక్కిం ఉత్తర సరిహద్దులలో భద్రతా పరిస్థితిని సమీక్షించి, దళాలతో కలిసి దీపావళి జరుపుకున్న ఆర్మీ చీఫ్

న్యూఢిల్లీ, అక్టోబర్ 25:చీఫ్ ఆఫ్ ఆర్మీ స్టాఫ్ (సైన్యాధ్యక్షుడు) జనరల్ మనోజ్ పాండే 23 ఉ 24 అక్టోబర్ 2022న ఉత్తర్ బెంగాల్, సిక్కిం సరిహద్దు ప్రాంతాలలోని సైనిక స్థావరాలను సందర్శించారు. అన్ని ర్యాంకులకు చెందిన సిబ్బందికి దీపావళి శుభాకాంక్షలు తెలిపడమే కాక సిక్కిం ఉత్తర సరిహద్దులలో భద్రతా పరిస్థితిని సమీక్షించారు. అత్యధిక స్థాయి కార్యాచరణ సామర్థ్యాన్ని, స్థైర్యాన్ని కొనసాగిస్తున్నందుకు ఆర్మీ చీఫ్ సైనిక దళాలను అభినందించారు.

సరిహద్దు ప్రాంతాల వెంట మౌలిక సదుపాయాల అభివృద్ధి గమనం పట్ల ఆర్మీ చీఫ్ సంతృప్తిని వ్యక్తం చేశారు. ఆయన వెంట ఈస్టర్న్ కమాండ్ కు చెందిన సైనిక కమాండర్ లెఫ్టనెంట్ జనరల్ ఆర్ పి కలితా, జిఒసి త్రిశక్తి కార్ప్స్ లెఫ్టనెంట్ జనరల్ తరుణ కుమార్ ఐచ్ ఉన్నారు. ఆయన సుక్నా సైనిక స్థావరానికి 23 అక్టోబర్ 2022న వచ్చినప్పుడు దీపావళి సందర్భంగా భారతీయ సాంస్కృతిక వారసత్వం, భిన్నత్వంలో ఏకత్వాన్ని ప్రతిబింబిస్తూ నిర్వహించిన ఒక కార్యక్రమం గురించి దళాలతో సిఒఎఎస్ ముచ్చటించారు. అంకిత భావంతో పని చేస్తున్న దళాలను కొనియాడుతూ, దీపావళి సందర్భంగా అన్ని ర్యాంకులకు చెందిన సిబ్బందికి, వారి కుటుంబాలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. మౌంట్ జోన్సాంగ్, మౌంట్ డోమెఖాంగ్ లను అధిరోహించిన పర్వతారోహణ బృందాన్ని, ఇటీవల మోవ్ లో జరిగిన స్కిల్ ఎట్ ఆర్మ్ పోటీలో మొదటి స్థానంలో నిలిచిన త్రిశక్తి కార్ప్స్ షూటింగ్ బృందాన్ని కూడా సిఒఎఎస్ అభినందించారు.

అక్టోబర్ 24వ తేదీన సైనిక కమాండర్, జిఒసితో కలిసి ఉత్తర, తూర్పు సిక్కింలోని ముఖ్య ప్రాంతాలను సిఒఎఎస్ సందర్శించారు. సిక్కిం సెక్టార్ లోని ఉత్తర సరిహద్దుల వెంట మోహరించిన ఫీల్డ్ ఫార్మేషన్స్ కార్యాచరణ పరిస్థితి, సంసిద్ధతను సమీక్షించిన సిఒఎఎస్ సంతృప్తిని వ్యక్తం చేస్తూ, అన్ని రకాల సవాళ్ళను ఎదుర్కొనేందుకు సంసిద్ధంగా ఉండటాన్ని కొనసాగించాలని దళాలకు ఉద్బోధించారు. దీపావళి సందర్భంగా సైనికులకు శుభాకాంక్షలు తెలియచేస్తూ, వారికి స్వీట్లను ఇచ్చి, వారితో కలిసి భుజించారు. సైనికుల వృత్తి నైపుణ్యాన్ని, విధుల పట్ల వారి అంకితభావాన్ని కూడా ఆయన అభినందించారు.

లంబసింగి..చింతపల్లి..మారేడుమిల్లికి పర్యాటకుల తాకిడి

అమరావతి: అక్టోబర్ 25:వారాంతపు సెలవులు రావడం..సోమవారం దీపావళి సెలవు నేపథ్యంలో పెద్ద సంఖ్యలో పర్యాటకులు ఆంధ్రప్రదేశ్ లోని అల్లూరి సీతారామరాజు జిల్లా లంబసింగి, చింతపల్లి, మారేడుమిల్లికి పెద్ద సంఖ్యలో తరలి వెళ్తున్నారు. ముఖ్యంగా చింతపల్లి పరిసర ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు తగ్గుముఖం పట్టాయి. శనివారం ఇక్కడ 16 డిగ్రీల అత్యల్ప ఉష్ణోగ్రత నమోదైంది. ఆదివారం ఉదయం 14.8 డిగ్రీలు నమోదైనట్లు చింతపల్లి ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన కేంద్రం ప్రకటించింది. వచ్చే కొన్ని రోజుల్లో ఇంకా తగ్గొచ్చని పేర్కొంది. చింతపల్లి, లంబసింగి, మారేడుమిల్లి ప్రాంతాలు సముద్ర మట్టానికి చాలా ఎత్తులో ఉంటాయి. దీంతో ఏటా నవంబర్, డిసెంబర్, జనవరి నెలల్లో ఇక్కడ అత్యల్ప ఉష్ణోగ్రతలకు తోడు, మంచు అధికంగా కురుస్తుంటుంది. దక్షిణ కశ్మీర్ గా లంబసింగికి పేరు. ఈ వాతావరణం, ప్రకృతి అందాలను ఆస్వాదించేందుకు ఎక్కువ మంది ఆసక్తి చూపిస్తుంటారు.

నాగార్జున సాగర్ ప్రాజెక్టుకు భారీగా వరద.. 16 గేట్లు ఎత్తివేత..

హైదరాబాద్, అక్టోబర్ 25:నాగార్జునసాగర్ జలాశయానికి భారీగా వరద నీరు వచ్చి చేరుతోంది. ఎగువన ఉన్న ప్రజాక్టుల గేట్లు ఎత్తివేడయంతో సాగర్‌కు లక్షల క్యూసెక్కులు నీరు వస్తుండడంతో అధికారులు 16 క్రస్ట్ గేట్లు 10 అడుగుల మేర ఎత్తి దిగువకు నీటి విడుదల చేశారు. నాగార్జునసాగర్ ప్రాజెక్ట్ ఇన్ ఫ్లో 3,45,290 క్యూసెక్కులు కాగా, ఔట్ ఫ్లో 2,89,898 క్యూసెక్కులు కాగా కొనసాగుతోంది. ప్రాజెక్ట్ పూర్తిస్థాయి నీటి మట్టం 590 అడుగులుగా ఉండగా, ప్రస్తుత నీటి మట్టం 589.80 అడుగులుగా ఉంది. ప్రాజెక్ట్ పూర్తిస్థాయి నీటి నిల్వ 312.0450 టీ-ఎంసీలు కాగా, ప్రస్తుతం 311.447 టీఎంసీలుగా ఉంది.

పోలీసుల ఆధ్వర్యంలో సైకిల్ ర్యాలీ

భూపాలపల్లి, అక్టోబర్ 25: పోలీసు అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా మంగళవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో పోలీసుల ఆధ్వర్యంలో సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంకు ముఖ్యఅతిథిగా జిల్లా ఎస్పీ సురేందర్ రెడ్డి పాల్గొనగా, అదనపు ఎస్పీ శ్రీనివాసులు జండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. పోలీస్ హెడ్ క్వార్టర్ నుండి ప్రారంభం అయిన సైకిల్ ర్యాలీ అంబేద్కర్ సెంటర్ మీదుగా హనుమాన్ -టె-ంపుల్ వరకు వెళ్లి, అక్కడి నుండి జయశంకర్ స్టాచు మీదుగా 5 ఇం-?లకె-న్ క్రాస్ నుండి మళ్లీ పోలీస్ హెడ్ క్వార్టర్ దగ్గర ముగిసింది. ఈ సైకిల్ ర్యాలీలో భూపాలపల్లి డీఎస్పీ రాములు, సీఐ రాజిరెడ్డి, ఎస్సై లు, పోలీస్ సిబ్బంది, యువత, ప్రజలు పాల్గొన్నారు.

అది రైతుల యాత్ర కాదు.. బినామీ యాత్ర : స్పీకర్ తమ్మినేని

శ్రీకాకుళం : అమరావతి రైతుల పేరుతో బినామీలు పాదయాత్ర చేస్తున్నారని, మొదటినుంచి వారు రైతులు కాదని చెబుతున్నామని, సంపన్నుల భూములను కాపాడుకోవడం కోసం రైతుల ముసుగులో బినామీలు ఉద్యమం చేస్తున్నారని స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు. మొత్తం 29,000 మంది భూములు ఇస్తే, 70 మంది మాత్రమే రైతులు ఉన్నారన్నారు. నిన్న పోలీసుల ఐడి కార్డుల తనిఖీల్లో ఈ విషయాలు భయటపడ్డాయన్నారు. రాజధాని పేరుతో చంద్రబాబు మాయ చేశారన్నారు. అమరావతిలో ఇన్ సైడర్ ట్రేడింగ్ జరిగిందని అన్నారు. విజయవాడ దేనికి సెంట్రల్ లొకేటెడ్? సామాజికవర్గాన్ని కేంద్రీకరించటానికా? అని ప్రశ్నించారు. విశాఖ రాజధానికి అన్ని విధాలా అనుకూలమైన నగరమని, అమరావతిలో చంద్రబాబు గ్రాఫిక్స్ చూపించారని, అమరావతి రాజధానికి అనువుకాదని శ్రీకృష్ణ కమిటీ- రిపోర్ట్ ఇచ్చిందన్నారు. విశాఖ రాజధాని విషయంలో సర్వత్రా హర్షం వ్యక్తమౌతోందన్నారు. మూడు రాజధానులు ఏర్పాటు చేస్తున్న సీఎం జగన్ చరిత్ర కారుడిగా నిలుస్తారని.. వ్యతిరేకించేవారు చరిత్ర హీనులుగా మిగిలిపోతారని అన్నారు.



పొలాల్లో ఎలక్ట్రిక్ ఫెన్సింగ్.. నీరు తాగేందుకు వచ్చి జింక మృతి



తిరుపతి, అక్టోబర్ 25: నాయుడుపేట మండలంలో ఓ జింక చనిపోవడం ఆందోళన కలిగించింది. పుదూరు గ్రామ సమీపంలోని పొలాల వద్ద మంగళవారం ఈ ఘటన జరిగింది. నాయుడుపేట- మల్లాం ఆర్ అండ్ బీ రహదారి పక్కన ఓ రైతు తన పొలంలోని నారుముడులను కాపాడుకునేందుకు విద్యుత్ కంచె ఏర్పాటు చేశాడు.

అయితే.. అడవిలోంచి తప్పిపోయిన ఓ జింక దాహం తీర్చుకునేందుకు పొలాల్లోకి వచ్చినట్టు తెలుస్తోంది. ఇట్లా అది పొలాలకు వేసిన విద్యుత్ ఫెన్సింగ్‌ని తాకి విద్యుత్ షాక్‌తో చనిపోయినట్టు పోలీసులు ప్రాథమిక నిర్ధారణకు వచ్చారు. ఈ విషయాన్ని అటవీశాఖ అధికారులకు కూడా స్థానిక గ్రామస్తులు సమాచారం అందించారు.

రోజ్ గార్ మేళా డ్రైవ్‌లో పాల్గొన్న సిబిడిటి

న్యూఢిల్లీ, అక్టోబర్ 25:వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా శనివారం నాడు ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ భారీ నియామకాల కార్యక్రమమైన రోజ్ గార్ మేళాను ప్రారంభించారు. ఈ నియామకాల కార్యక్రమంలో 10 లక్షలమందికి ఉపాధి లభిస్తుందని అంచనా. ఈ కార్యక్రమం తొలి విడతలో ప్రభుత్వంలోని మంత్రిత్వ శాఖలు, వివిధ విభాగాలలో దేశవ్యాప్తంగా ఎంపిక చేసిన 75,000మందికి పైగా కొత్త నియామకాలు/ రిక్రూట్ లకు నియామక పత్రాలను అందించారు.

ఈ సందర్భంగా ప్రధానమంత్రి నియమితులైనవారిని ఉద్దేశించి ప్రసంగించి, అభినందించారు. నూతనంగా నియమితులైనవారందరూ ఈ కార్యక్రమంలో పాలు పంచుకున్నారు; దేశవ్యాప్తంగా ఎంపిక చేసిన 50 ప్రాంతాలు/ కేంద్రాలకు వ్యక్తిగతంగా వెళ్ళడం ద్వారా లేదా దృశ్యమాధ్యమం ద్వారా అనుసంధానం అయ్యేందుకు ఇచ్చిన లింక్ ద్వారా పాలు పంచుకున్నారు. భారతదేశ వ్యాప్తంగా 50 ప్రాంతాలలో వేడుకలను నిర్వహించగా, సీనియర్ అధికారులు, ప్రముఖులు ఈ కేంద్రాలలో కొత్తగా నియమితులైన వారికి నియామక పత్రాలను అందించారు.

కేంద్ర ఆర్థిక ఉ కార్పొరేట్ వ్యవహారాల మంత్రి శ్రీమతి నిర్మలా సీతారామన్ చెన్నైలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. ఆదాయపు పన్నుల శాఖ చెన్నై ప్రాంతంలో మొత్తం 57మంది అభ్యర్థులను నియమించింది. ఎంపిక అయిన వారిలో 20 మంది నియామక పత్రాలను అందుకునేందుకు వ్యక్తిగతంగా హాజరయ్యారు. ఆదాయపు పన్ను శాఖ (ఇద్దరు ఇనస్పెక్టర్లు, ఒక టాక్స్ అసిస్టెంట్)కు ఎంపిక అయిన, కార్యక్రమానికి వ్యక్తిగతంగా హాజరైన 3 సూతన అభ్యర్థులకు ఆర్థిక మంత్రి నియామక పత్రాలను అందించారు. మిగిలిన అభ్యర్థులు ఈ కార్యక్రమంలో దృశ్య మాధ్యమం ద్వారా హాజరయ్యేందుకు లింక్ ను అందించారు.

మిషన్ మోడ్ (స్పష్టమైన లక్ష్యాలు, కాలపరిమితితో) మంజూరు చేసిన పోస్టులకు వ్యతిరేకంగా ఉనికిలో ఉన్న ఖాళీలను నింపేందుకు పని చేయవలసిందిగా అన్ని మంత్రిత్వ శాఖలు, విభాగాలకు ఆదేశాలు జారీ చేయడం జరిగింది. మిషన్ మోడ్ నియామకాల డ్రైవ్ లో భాగంగా, ఆదాయాపు పన్ను శాఖ 1093 నియామక పత్రాలను నూతనంగా నియమించిన ఆదాయపు పన్ను ఇనస్పెక్టర్స్, టాక్స్ అసిస్టెంట్లకు 22 అక్టోబర్ 2022న జారీ చేసింది. ఇందులో, దాదాపు 300 కొత్తగా ఎంపిక అయిన వారు 18 పిఆర్. సిసిఐటి (సిసిఎ) ప్రాంతాలలో నిర్వహించిన కార్యక్రమాలలో వ్యక్తిగతంగా పాల్గొనగా, ఇతరులు దృశ్యమాధ్యమం ద్వారా పాలుపంచుకున్నారు.

రెండు గంటల అంతరాయం తర్వాత వాట్సాప్ సేవల పునరుద్ధరణ

న్యూఢిల్లీ, అక్టోబర్ 25: దాదాపు రెండు గంటల అంతరాయం అనంతరం వాట్సాప్ సేవలు తిరిగి ప్రారంభమయ్యాయి. సాంకేతిక సమస్య వల్ల సర్వర్ డౌన్ కావడంతో ఈ మధ్యాహ్నం 12:30 గంటల నుంచి ప్రపంచవ్యాప్తంగా వాట్సాప్ సేవలు నిలిచిపోయాయి. దాంతో వాట్సాప్ యూజర్లు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. కొంతమంది యూజర్లు వాట్సాప్ డౌన్ కావడంతో వెంటనే టెలిగ్రామ్‌కు స్విచ్ అయ్యారు.

దాంతో మెటా సంస్థ వెంటనే వాట్సాప్ సేవలను పునరుద్ధరించేందుకు రంగంలోకి దిగింది. సాధ్యమైనంత త్వరలో సర్వీసులను పునరుద్ధరిస్తామని తెలిపింది. దాదాపు రెండు గంటలపాటు ప్రయత్నించి ఎట్టకేలకు వాట్సాప్ తిరిగి వచ్చేలా చేసింది. కాగా, ప్రపంచవ్యాప్తంగా వాట్సాప్‌కు 48 కోట్ల మంది యూజర్లు ఉన్నారు. 150 దేశాలు, 60 ప్రాంతీయ భాషల్లో వాట్సాప్‌ను వినియోగిస్తున్నారు. పైగా వాట్సాప్ ద్వారా ప్రతి రోజు 10 వేల కోట్ల మెసేజ్‌లు బదిలీ అవుతుంటాయి. రెండు గంటల అంతరాయం తర్వాతనైనా సేవలు పునఃప్రారంభం కావడంతో యూజర్లకు ఉపశమనం లభించింది.



పెద్ద ఎత్తున 2022 అక్టోబర్ 23న 7వ ఆయుర్వేద దినోత్సవ నిర్వహణకు ఏర్పాట్లు

న్యూఢిల్లీ, అక్టోబర్ 25:ప్రపంచవ్యాప్తంగా పెద్ద ఎత్తున 2022 అక్టోబర్ 23న 7వ ఆయుర్వేద దినోత్సవ నిర్వహణకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. 2016 నుంచి ధన్వంతరి జయంతిని ఆయుర్వేద దినోత్సవం గా పాటిస్తున్నారు. గ్రంథాలలో నిక్షిప్తం అయిన భారతదేశానికి చెందిన ఆయుర్వేద వ్యవస్థను మరింతగా ప్రోత్సహించాలన్న లక్ష్యంతో అమలు చేస్తున్న కార్యక్రమాల్లో భాగంగా ప్రభుత్వం ప్రతి ఏటా ఆయుర్వేద దినోత్సవాన్ని నిర్వహిస్తోంది. ఆయుర్వేద దినోత్సవం ప్రధాన కార్యక్రమం న్యూ ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో జరుగుతుంది. సంపూర్ణ ప్రభుత్వ విధానంలో ఇతర మంత్రిత్వ శాఖల సహకారంతో దేశవ్యాప్తంగా వివిధ కార్యక్రమాలు నిర్వహించబడతాయి. ఈ ఏడాది భారతీయ మిషన్లు/ఎంబసీలు తమ తమ దేశాల్లో కార్యక్రమాలను నిర్వహిస్తాయి.

ఆయుష్, ఓడరేవులు, షిప్పింగ్ మరియు జలమార్గాల మంత్రి శ్రీ సర్బానంద సోనోవాల్ అధ్యక్షతన జరిగే ప్రధాన కార్యక్రమంలో విదేశీ వ్యవహారాలు మరియు సాంస్కృతిక శాఖ మంత్రి గిరిజన వ్యవహారాల శాఖ మంత్రి శ్రీ అర్జున్ ముండా ముఖ్య అతిథిగా పాల్గొంటారు. ఆయుష్, మహిళా శిశు అభివృద్ధి శాఖ సహాయ మంత్రి శ్రీమతి మీనాక్షి లేఖి ఆయుష్ మంత్రిత్వ శాఖ కార్యదర్శి వైద్య రాజేష్ కోటేచా మరియు ఇతర ప్రముఖులు పాల్గొంటారు. ఈ సంవత్సరం ఆయుర్వేద దినోత్సవం "హర్ దిన్ హర్ ఘర్ ఆయుర్వేదం" అనే ఇతివృత్తంతో జరుగుతుంది. ఆయుర్వేద వైద్యం వల్ల కలిగే ప్రయోజనాలను అన్ని వర్గాలకు చెందిన ప్రజలకు తెలియజేసే విధంగా కార్యక్రమాలకు ప్రభుత్వం రూపకల్పన చేసింది. దీనికోసం మూడు అంశాలను గుర్తించి కార్యక్రమాలు నిర్వహిస్తారు . యుర్వేద ప్రయోజనాలను పెద్ద మరియు అట్టడుగు వర్గాలకు ప్రచారం చేస్తుంది. ప్రజల భాగస్వామ్యంతో ప్రజా ఉద్యమంగా ప్రజలకు సందేశం ఇచ్చే విధంగా ఆరు వారాలపాటు కార్యక్రమాలు చేపట్టారు. 2022 సెప్టెంబర్ 12 న కార్యక్రమాలు ప్రారంభం అయ్యాయి. ఆయుర్వేద దినోత్సవం రోజు కార్యక్రమాలు ముగుస్తాయి.

ఆయుర్వేద దినోత్సవం 2022 వేడుక మొత్తం ప్రభుత్వ విధంగా అమలు చేయబడింది. హోం మంత్రిత్వ శాఖ, రక్షణ మంత్రిత్వ శాఖ, విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ, విద్యా మంత్రిత్వ శాఖ, సాంస్కృతిక మంత్రిత్వ శాఖ, స్త్రీ మరియు శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ, వినియోగదారుల వ్యవహారాల మంత్రిత్వశాఖ, ఆహారం ప్రజా పంపిణీ మరియు ఇతర మంత్రిత్వ శాఖల సహకారంతో కార్యక్రమాలు జరిగాయి. మిషన్/ఎంబసీలో విదేశాంగ మంత్రిత్వ శాఖ నిర్వహించిన కార్యక్రమాలు ఆయుర్వేద దినోత్సవం 2022 కి ప్రపంచ స్థాయి గుర్తింపు సాధించాయి.

అన్ని ఆయుష్ సంస్థలు/కౌన్సిళ్లు గత ఆరు వారాల్లో వివిధ కార్యక్రమాల నిర్వహణ లో చురుకుగా పాల్గొన్నాయి. విలేకరుల సమావేశాలు నిర్వహించి ప్రాంతీయ మీడియాకు ఆయుర్వేద వైద్యం ప్రయోజనాలు, ఆయుర్వేద దినోత్సవ ప్రాధాన్యత వివరించారు.

పదిలక్షల ఉద్యోగాల భర్తీకి రిక్రూట్మెంటును ప్రారంభించిన ప్రధానమంత్రి

న్యూఢిల్లీ, అక్టోబర్ 25:ప్రధానమంత్రి శ్రీ నరేంద్రమోదీ 10 లక్షల ఉద్యోగాల రిక్రూట్మెంట్ కు సంబంధించి రోజ్గార్ మేళాను ఈరోజు వీడియో కాన్ఫరెన్సు ద్వారా ప్రారంభించారు. ఈ కార్యక్రమం సందర్భంగా ప్రధానమంత్రి, కొత్తగా నియమితులైన 75 వేల మందికి నియామక పత్రాలు అందజేశారు.

ఉద్యోగాలలో నియమితులైన వారిని ఉద్దేశించి మాట్లాడుతూ ప్రధానమంత్రి వారికి ధన్ తెరాస్ శుభాకాంక్షలు తెలిపారు.దేశంలో గత 8 సంవత్సరాలుగా సాగుతున్న ఉపాధి, స్వయం ఉపాధి ప్రచారాలకు రోజ్ గార్ మేళా రూపంలో కొత్త అనుసంధానత కల్పిస్తున్నట్టు చెప్పారు. 75 సంవత్సరాల స్వాంతత్ర్యాన్ని దృష్టిలో ఉంచుకుని కేంద్ర ప్రభుత్వం ఒక కార్యక్రమం కింద 75 వేల మంది యువతకు నియామక పత్రాలు అందజేస్తున్నట్టు చెప్పారు. '' ఒక్కసారిగా నియామక పత్రాలు ఇచ్చే సంప్రదాయాన్ని ప్రారంభించాలని మేం నిర్ణయించాం. దీనివల్ల వివిధ శాఖలలో నిర్ణీత వ్యవధిలో ప్రాజెక్టులు పూర్తి చేసే సమష్టి చొరవ ప్రారంభమవుతుంది" అని రోజ్గార్ మేళా నిర్వహించడం వెనుకగల హేతుబద్ధతను వివరిస్తూ ప్రధానమంత్రి అన్నారు.రానున్న రోజులలో కూడా అభ్యర్థులు ప్రభుత్వం నుంచి అపాయింట్మెంట్ లేఖలు ఎప్పటికప్పుడు అందుకుంటారని అన్నారు.ఎన్.డి.ఎ పాలిత, బిజెపి పాలిత రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు ఇలాంటి మేలాలు నిర్వహిస్తాయని ప్రధానంత్రి తెలిపారు.

కొత్తగా నియామక పత్రాలు అందుకుంటున్న వారికి స్వాగతం పలుకుతూ ప్రధాన మంత్రి, వారు ఉద్యోగాలలో చేరుతున్న సమయం ప్రాధాన్యత గురించి ప్రస్తావిస్తూ, అమృత్ కాల్లో దేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దేందుకు చెప్పుకున్న సంకల్పాన్ని సాకారం చేసేందుకు మనం స్వావలంబిత భారతదేశ పథంలో ముందుకు సాగిపోతున్నామన్నారు.ఆవిష్కర్తలు, ఎంటర్ప్రెన్యుయర్లు, పారిశ్రామిక వేత్తలు, రైతులు, తయారీ , సేవల రంగంలోని ప్రజలు ఇండియాను స్వావలంబిత దేశంగా మార్చడంలో కీలకపాత్ర వహిస్తారన్నారు. సబ్ కా ప్రయాస్ ప్రాధాన్యతను ప్రముఖంగా ప్రస్తావిస్తూ ప్రధానమంత్రి , దేశ ప్రగతి ప్రస్థానంలో ప్రతి ఒక్కరి కృషి కీలకమని అన్నారు .అన్ని కీలక నదుపాయాలూ ప్రతిఒక్కరికీ చేరినప్పుడు ఈ సబ్ కా ప్రయాస్ భావన ఏర్పడుతుందన్నారు.

లక్షలాది ఖీఆళీల భర్తీకి సంబంధించి కొద్ది నెలలలోనే ఆ ప్రక్రియను పూర్తి చేయడం, వారికి నియామకపత్రాలు అందజేయడం అనేది గమనించినపుడు గత 7?8 సంవత్సరాలలో నియామక వ్యవస్థలో వచ్చిన మార్పును సూచిస్తున్నదని ప్రధానమంత్రి అన్నారు.

'ఇవాళ పని సంస్కృతి మారుతోంది' అని ఆయన అన్నారు. కర్మయోగుల కృషితో ప్రభుత్వ విభాగాల సమర్థత పెరిగిందని ఆయన అన్నారు. గతంలో ప్రభుత్వ ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకోవడం క్లిష్టమైన ప్రక్రియగా ఉండేదని, అవినీతి, పక్షపాతం విపరీతంగా ఉండేదని ప్రధానమంత్రి గుర్తుచేశారు.

తాను అధికారంలోకి వచ్చిన కొత్తలలో సర్టిఫికేట్ల స్వీయ ధృవీకరణ, కేంద్ర ప్రభుత్వ గ్రూప్ సి, గ్రూప్ డి ఉద్యోగాలకు ఇంటర్వ్యూల రద్దు వంటి నిర్ణయాలు తీసుకున్న విషయాన్ని ప్రస్తావించారు. ఇది యువతకు ఎంతో మేలు చేకూర్చిందని అన్నారు.

ఇవాళ భారతదేశం ప్రపంచంలోనే ఐదవ అతిపెద్ద ఆర్థికవ్యవస్థ అని అంటూ ప్రధానమంత్రి, గత 8 సంవత్సరాలలో తీసుకువచ్చిన సంస్కరణల వల్ల ఇది సాధ్యమైనదని అన్నారు. గత 7, 8 సంవత్సరాలలో ఇండియా ఆర్థిక వ్యవస్థ విషయంలో 10 వస్థానం నుంచి 5 వ స్థానానికి చేరిందని ప్రధానమంత్రి అన్నారు.

దేశం ముందున్న ఆర్థిక సవాళ్లను గుర్తిస్తూనే, చాలావరకు ఆర్థిక రంగానికి సంబంధించిన వ్యతిరేక పరిణామాలను ఇండియా నిలువరించగలిగిందని అన్నారు. గత 8 సంవత్సరాలలో దేశ ఆర్థిక వ్యవస్థకు అడ్డంకులుగా నిలిచిన వాటిని పదిలించుకోగలిగినట్టు తెలిపారు.

ఉపాధికి అవకాశాలు ఎక్కువగా ఉన్న వ్యవసాయ, ప్రైవేటు, చిన్న మధ్యతరహా పరిశ్రమల రంగాల గురించి ప్రస్తావిస్తూ ప్రధానమంత్రి, భారత దేశ యువత ఉజ్వల భవిష్యత్తుకోసం వారికి నైపుణ్యాలు సమకూర్చాల్సిన ప్రాధాన్యత గురించి ప్రస్తావించారు.

ఇవాళ మనం చాలావరకు యువతకు నైపుణ్యాల అభివృద్ధిపై దృష్టిపెడుతున్నాం. ప్రధానమంత్రి కౌశల్ వికాస్ యోజన కింద దేశ పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా యువతకు పెద్దఎత్తున నైపుణ్యశిక్షణ ఇస్తున్నట్టు ప్రధానమంత్రి తెలిపారు.

స్కిల్ ఇండియా అభిఆన్ కింద 1.25 కోట్ల మంది యువతకు శిక్షణ ఇచ్చినట్టు ఆయన చెప్పారు. దేశవ్యాప్తంగా కౌశల్ వికాస్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, వందలాది ఉన్నత విద్యా కేంద్రాలను ఏర్పాటు చేశామని ప్రధానమంత్రి చెప్పారు. డ్రోన్ విధానాన్ని సరళతరం చేయడం,

అంతరిక్ష రంగంలో ప్రైవేటు రంగానికి స్వాగతం పలకడం, ముద్ర యోజన కింద 20 లక్షల కోట్ల రూపాయల విలువగల రుణాలను అంజేయడం జరిగిందని ఆయన చెప్పారు. ఇంతకుముందు ఎన్నడూ ఈ స్థాయిలో స్వయం ఉపాధి పథకాలు అమలు కాలేదని ప్రధానమంత్రి చెప్పారు.

స్వయం సహాయక బృందాలతో పాటు గ్రామాలలో ఉపాధి కల్పించడంలో ఖాదీ, గ్రామీణ పరిశ్రమలు గొప్ప ఉదాహరణగా నిలుస్తున్నాయన్నారు. దేశంలోనే మొదటి సారిగా ఖాదీ, గ్రామీణ పరిశ్రమలు ల విలువ 4 లక్షల కోట్ల రూపాయలు దాటిందని అంటూ ఖాదీ గ్రామీణ పరిశ్రమలలో 4 కోట్ల కు పైగాఉద్యోగాలను కల్పించడం జరిగిందన్నారు. ఇందులో పెద్ద సంఖ్యలో మహిళల వాటా ఉందని ఆయన అన్నారు.

స్టార్టప్ ఇండియా ప్రచారం గురించి ప్రస్తావిస్తూ ప్రధానమంత్రి, దేశ యువత శక్తిసామర్థ్యాలను ఇది ప్రపంచానికి చాటిచెప్పిందని అన్నారు. అలాగే, కోవిడ్ మహమ్మారి సమయంలో ఎం.ఎస్.ఎం.ఇలకు మద్దతు ఇచ్చామని , 1.5 కోట్ల ఉద్యోగాలను కాపాడడం జరిగిందని అన్నారు.

ఎంజిఎన్ఆర్ఇజిఎ దేశంలోని 7 కోట్ల మందికి ఉపాధి కల్పిస్తున్నదని అన్నారు. 21 శతాబ్దంలో భారతదేశంలో చేపట్టిన అత్యంత ప్రతిష్ఠాత్మక కార్యక్రమాలు మేక్ ఇన్ ఇండియా ,ఆత్మ నిర్భర్ భారత్ అని ప్రధానమంత్రి చెప్పారు. ప్రస్తుతం దేశం,

దిగుమతులు చేసుకునే దశనుంచి చాలా ఉత్పత్తుల విషయంలో పెద్ద ఎత్తున ఎగుమతులు చేసే దేశంగా ఎదిగిందని అన్నారు. అంతర్జాతీయ హబ్ గా ఎదిగిన ఎన్నో రంగాలు దేశంలో ఉన్నాయని ప్రధానమంత్రి తెలిపారు. రికార్డ'స్థాయిలో జరుగుతున్న ఎగుమతులు, ఉపాధి అవకాశాల వృద్ధిని సూచిస్తున్నాయని అన్నారు.

''ప్రభుత్వం తయారీ, పర్యాటక రంగాలలో సమగ్రదృష్టితో పనిచేస్తోంది. ఇవి ఉపాధి కల్పనకు పుష్కలమైన అవకాశాలు గల రంగాలు అని ప్రధానమంత్రి అన్నారు. ప్రపంచవ్యాప్తంగా గల కంపెనీలు ఇండియాకు వచ్చేందుకు, ఇక్కడ ఫ్యాక్టరీలు నెలకొల్పి ప్రపంచ డిమాండ్ ను తీర్చేందుకు

వివిధ ప్రక్రియలను సులభతరం చేసినట్టు ప్రధానమంత్రి చెప్పారు. ఉత్పాదకత ఆధారంగా పి.ఎల్.ఐ పథకాన్ని ప్రభుత్వం ప్రారంభించినట్టు ప్రధానమంత్రి తెలిపారు. మరింత ఉత్పత్తి, మరిన్ని ప్రోత్సాహకాలు అన్ని ఇండియా విధానమని ప్రధానమంత్రి అన్నారు. దీని ఫలితాలు ఇప్పటికే

స్పష్టంగా కనిపిస్తున్నాయని ప్రధానమంత్రి అన్నారు. ఇపిఎఫ్ఒ నుంచి అందుతున్న ఇటీవలి కొద్ది సంవత్సరాల గణాంకాలు గమనించినపుడు 17 లక్షలమంది ఇపిఎఫ్ఒ లో చేరినట్టు తేలింది. వీరంతా దేశ ఆర్థిక వ్యవస్థలో భాగం. 8 లక్షల మంది 18 నుంచి 25 సంవత్సరాల

వయసు మధ్య వారు ఉన్నట్టు ఆయన తెలిపారు.

మౌలిక సదుపాయాల కల్పన ద్వారా ఉపాధి కల్పన అంశాన్ని ప్రధానమంత్రి తమ ప్రసంగంలో ప్రముఖంగా ప్రస్తావించారు. వేలాది కిలోమీటర్ల జాతీయ రహదారులను గత 8 సంవత్సరాలలో దేశవ్యాప్తంగా నిర్మించినట్టు ప్రధానమమంత్రి తెలిపారు. రైల్వేకి సంబంధించి డబ్లింగ్ , గజ్ కన్వర్షన్,

రైల్వేలైన్ల విద్యుదీకరణ పనులను పెద్ద ఎత్తున నిరంతరాయంగా చేపడుతున్నట్టు ప్రధానమంత్రి తెలిపారు. దేశంలో కొత్త విమానాశ్రయాల నిర్మాణం చేపడుతున్నట్టు ఆయన చెప్పారు. రైల్వే స్టేషన్లను ఆధునీకరిస్తున్నామన్నారు. కొత్త జలమార్గాలను ఏర్పాటుచేస్తున్నామన్నారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద 3 కోట్ల ఇళ్ల నిర్మాణం చేపట్టినట్టు ప్రధానమంత్రి తెలిపారు.

దేశంలో మరిన్ని ఉద్యోగాల కల్పనకు ప్రభుత్వం పలు రకాలుగా పనిచేస్తున్నట్టు ప్రధానమంత్రి తెలిపారు. మౌలిక సదుపాయాలకు సంబంధించి 100 లక్షల కోట్ల రూపాయలు ఖర్చు లక్ష్యంతో పనిచేస్తున్నట్టు తెలిపారు. స్థానికంగా లక్షలాదిమంది యువతకు పెద్ద ఎత్తున ఉపాధి అవకశాలు కల్పించేందుకు

పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్టు ఆయన తెలిపారు. విశ్వాసాలు , ఆధ్యాత్మికత,చారిత్రక ప్రాధాన్యతగల ప్రాంతాల ప్రాముఖ్యతను ప్రస్తావిస్తూ ప్రధానమంత్రి దేశవ్యాప్తంగా వీటిని అభివృద్ధి చేయడం జరుగుతోందన్నారు. పర్యాటక రంగానికి కొత్త ఊతం ఇచ్చేందుకు, మారుమూల ప్రాంతాలతో సహాయువతకు ఉపాధి అకకాశాలు కల్పించేందుకు కృషి చేస్తున్నట్టు చెప్పారు.

భారతదేశపు గొప్ప బలం దేశ యువతలో ఉందని ప్రధానమంత్రి చెప్పారు. ఆజాది కా అమృత్ కాల్లో ఇండియాను అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దడంలో యువత చోదకశక్తిగా ఉంటారని అన్నారు. ఉద్యోగాలలో కొత్తగా నియమితులైన అభ్యర్థులు కార్యాలయ గుమ్మంలో అడుగుపెట్టగానే తమ

కర్తవ్య పథాన్ని మనసులో నింపుకోవాలని ప్రధానమంత్రి అన్నారు.

"మీరు దేశ పౌరుల సేవకు నియమితులయ్యారు.''అని ప్రధానమంత్రి వారిని ఉద్దేశించి అన్నారు. 21 వశతాబ్దపు ప్రభుత్వ ఉద్యోగం కేవలం ఉద్యోగం కాదని, నిర్ణీత కాలవ్యవధిలో దేశం నలుమూలలాగల ప్రజలకు సేవచేసేందుకు దక్కిన అద్భుత సువర్ణావకాశమని ఆయన అన్నారు.

.నేపథ్యం:

యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని , పౌరుల సంక్షేమానికి పాటుపడాలన్న ప్రధానమంత్రి నిరంతర ఆకాంక్షను నెరవేర్చే క్రమంలో ఇవాళ జరిగిన కార్యక్రమం చెప్పుకోదగినది. ప్రధానమంత్రి ఆదేశాల మేరకు అన్ని మంత్రిత్వశాఖలు, విభాగాలు, ప్రస్తుతం ఖాళీగా ఉన్న ఆమోదిత పోస్టులను

శరవేగంగా భర్తీ చేసేందుకు కృషి చేస్తున్నాయి.

దేశవ్యాప్తంగా వివిధ ఉద్యోగాలకు కొత్తగా ఎంపికైన అభ్యర్థులు భారతప్రభుత్వానికి చెందిన 38 మంత్రిత్వశాఖలు, విభాగాలలో చేరుతారు. ప్రస్తుతం నియమితులైన వారు గ్రూప్ఎ, గ్రూప్ బి(గజిటెడ్), గ్రూప్ బి నాన్ గెజిటెడ్, గ్రూప్ సి ఉద్యోగాలలోని వారు. ప్రస్తుతం నియామకాలు జరుగుతున్న విభాగాలలో

కేంద్ర సాయుధ బలగాలు, సబ్ ఇన్స్పెక్టర్, కానిస్టేబుల్, ఎల్డిసి, స్టెనో, పిఎ, ఆదాయపన్ను ఇన్స్పెక్టర్లు, ఎం.టిఎస్ తదితరులు ఉన్నారు.

ఈ నియామకాలను ఆయా మంత్రిత్వశాఖలు , విభాగాలు మిషన్ మోడ్ లో చేపడతాయి. ఇవి. ఈ నియామకాలను ఆయా సంస్థలు వాటంతట అవే కానీ లేదా యుపిఎస్సి, ఎస్ ఎస్ సి , రైల్వే రిక్రూట్మెంట్ బోర్డు ద్వారా కానీ చేపడతాయి. ఇందుకు సంబంధించి ఎంపిక ప్రక్రియను సులభతరం చేశారు. రిక్రూట్మెంట్ విధానాన్ని త్వరితగతిన చేపట్టేందుకు సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుంటున్నారు.

రాజ్ కోట్ లో మూడు రోజుల ఇండియన్ అర్బన్ హౌసింగ్ కాన్ క్లేవ్ - 2022 కు 5,000 మందికి పైగా సందర్శకులు

న్యూఢిల్లీ, అక్టోబర్ 25:గుజరాత్ లోని రాజ్ కోట్ లో మూడు రోజుల పాటు జరిగిన ఇండియన్ అర్బన్ హౌసింగ్ కాన్ క్లేవ్ (ఐ యు హెచ్ సి) -2022 ఘనంగాముగిసింది. గౌరవ ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ 2022, అక్టోబర్ 19న ఈ సదస్సును అట్టహాసంగా ప్రారంభించారు., ఇందులో భాగంగా ప్రధాన మంత్రి ఆవాస్ యోజన-అర్బన్ (పిఎమ్ఎవై-యు) కింద లైట్ హౌస్ ప్రాజెక్ట్ (ఎల్ హెచ్ పి) రాజ్ కోట్ ను కూడా ప్రధాన మంత్రి ప్రారంభించారు. లబ్ధిదారులకు ఇంటి తాళాలను అందజేశారు.

ముఖ్యమంత్రి శ్రీ భూపేంద్ర పటేల్ , కేంద్ర గృహ నిర్మాణ, పట్టణ వ్యవహారాల శాఖ, పెట్రోలియం, సహజ వాయువుల శాఖ మంత్రి శ్రీ హర్ దీప్ ఎస్ పూరి, గృహ నిర్మాణ, పట్టణ వ్యవహారాల శాఖ సహాయ మంత్రి శ్రీ కౌష ల్ కిశోర్, ఇతర

ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో నిర్మించిన ఎల్ హెచ్ పి లను ప్రారంభించిన ఆరు నగరాల్లో రాజ్ కోట్ ఒకటి. చెన్నైలో కూడా మే 2022 లో గౌరవ ప్రధాన మంత్రి ఒక ఎల్ హెచ్ పి ని ప్రారంభించారు. "కొత్త సాంకేతిక పరిజ్ఞానంతో తయారు చేసిన ఈ అందమైన ఇళ్లకు యజమానులుగా మారిన తల్లులు , సోదరీమణులను నేను ప్రత్యేకంగా అభినందిస్తున్నాను. దీపావళి సమయంలో నిర్మించిన మీ ఇళ్లలో లక్ష్మీ దేవి నివసించాలని ప్రార్థిద్దాం. నేను తాళాలు ఇస్తున్నప్పుడు ఇంటి గురించి ప్రతి ఒక్కరినీ అడుగుతున్నాను. వారి ముఖాల్లో ఉన్న తృప్తి ఇళ్ళకు సంబంధించిన ప్రతిదాన్ని సంక్షిప్తీకరించింది" అని గౌరవ ప్రధాన మంత్రి తన ప్రసంగంలో పేర్కొన్నారు.

పిఎంఎవై-యు అవార్డ్స్ - 2021 విజేతలను కూడా ఈ కాన్ క్లేవ్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ప్రకటించారు. విజేతలను గౌరవ ప్రధాన మంత్రి సత్కరించారు.ఈ పథకం కింద ఉత్తమ పనితీరు కనబరిచిన రాష్ట్రాలుగా ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, తమిళనాడు వరుసగా 1వ, 2వ, 3వ స్థానాల్లో నిలిచాయి. క్రెడిట్ లింక్డ్ సబ్సిడీ స్కీం (సిఎల్ఎస్ఎస్) అమలుకు గాను గుజరాత్ ఉత్తమ రాష్ట్రంగా అవార్డు పొందింది. ఈశాన్య, కొండ రాష్ట్రాల విభాగంలో పీఎంఏవై-యు కింద ఉత్తమ పనితీరు కనబరిచిన రాష్ట్రంగా త్రిపుర అవార్డు గెలుచుకుంది.

అదే సమయంలో, కేంద్ర గృహనిర్మాణ, పట్టణ వ్యవహారాల మంత్రి శ్రీ హర్దీప్ సింగ్ పూరి, మునిసిపల్ కార్పొరేషన్, మునిసిపల్ కౌన్సిల్ ,నగర పంచాయితీ స్థాయిలో పిఎమ్ఎవై-యు అవార్డులను, ప్రత్యేక కేటగిరీ అవార్డులను ప్రదానం చేశారు.జమ్ము, కశ్మీర్ కేంద్రపాలిత ప్రాంతాలు, దాద్రా అండ్ నగర్ హవేలీ, డామన్ అండ్ దయ్యాలను వాటి పని తీరుకు గానూ సన్మానించారు. ఈ అవార్డుల ప్రదానోత్సవ క

మునుగోడులో రెండో స్థానం కోసమే కాంగ్రెస్, బీజేపీల ఆరాటం: మంత్రి నిరంజన్‌రెడ్డి

మర్రిగూడెం, అక్టోబర్ 25: మునుగోడు ఉప ఎన్నికల్లో రెండో స్థానం కోసమే కాంగ్రెస్, బీజేపీలు ఆరాటపడుతున్నాయని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ఇవాళ మర్రిగూడెం మండలం దేవర భీమనపల్లిలో ఎన్నికల ప్రచారం నిర్వహించిన మంత్రి.. బీజేపీ, కాంగ్రెస్ ఏ మొహం పెట్టుకుని ప్రజలను ఓట్లడుగుతాయని ప్రశ్నించారు.ఇది బీజేపీ బలపంతంగా ప్రజల మీద రుద్దిన ఎన్నిక అని మంత్రి విమర్శించారు. తెలంగాణలో టీఆర్ఎస్ ప్రభుత్వం..

రైతు బంధు, రైతు బీమా పథకాలను అమలు చేస్తున్నదని, ఫ్లోరైడ్ విషపు నీళ్ల నుంచి ప్రజలకు విముక్తి కల్పించిందని,పెండ్లిళ్లకు కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలతో నగదు సాయం చేస్తున్నదని, బిడ్డ పుట్టినప్పుడు కేసీఆర్ కిట్ ఇస్తున్నదని, వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, వికలాంగులకు ఆసరా పింఛన్‌లు అందజేస్తున్నదని మంత్రి నిరంజన్ రెడ్డి చెప్పారు.

సాగునీటి ప్రాజెక్టులు నిర్మించి మిషన్ కాకతీయతో గ్రామాల్లోని చెరువులు, కుంటలు బాగుచేసి నీళ్లతో నింపింది టీఆర్ఎస్ ప్రభుత్వమని మంత్రి పేర్కొన్నారు.

బీజేపీ, కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో ఇంతకంటే మంచి పథకాలు అమలు చేస్తున్నారా.. అని ఆయన ప్రశ్నించారు. విపక్షాలకు ప్రజలను ఓట్లడిగే మొకమే లేదని ఎద్దేవా చేశారు.

మునుగోడులో సాగునీటి కోసం శివన్నగూడెం, క్రిష్ణ రాయినిపల్లి, లక్ష్మణపురం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ల నిర్మాణం శరవేగంగా సాగుతున్నదని చెప్పారు. మునుగోడులో టీఆర్ఎస్ గెలుపు ఖాయమని, ప్రజల ఆశీస్సులు తమకే ఉన్నాయని మంత్రి ధీమా వ్యక్తంచేశారు.

ఆర్థికంగా బాగుండాలంటే గట్టి నిర్ణయాలే ఉంటయ్.. యూకే ప్రధాని రుషికి అభినందనల వెల్లువ

న్యూఢిల్లీ, అక్టోబర్ 25:దేశ ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టాలంటే కఠిన నిర్ణయాలు తప్పవని బ్రిటన్ కొత్త ప్రధాని రిషి సునాక్ స్పష్టం చేశారు. రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరి అవసరాలను తీరుస్తానని హామీ ఇచ్చారు. ఉన్నత స్థాయి నుంచి క్షేత్రస్థాయి దాకా అంతటా ప్రొఫెషనలిజంతో కూడిన, పారదర్శకమైన అకౌంటబిలిటీ ఉంటుందన్నారు. ప్రభుత్వ సంస్థల్లో ఆర్థిక సుస్థిరత తీసుకొస్తానని పేర్కొన్నారు. మంగళవారం బ్రిటన్ ప్రధానిగా ప్రమాణం చేసిన తర్వాత అధికార నివాసరం డౌనింగ్ స్ట్రీట్-10 నుంచి రిషి సునాక్ మాట్లాడారు. ప్రస్తుతం బ్రిటన్ ఆర్థిక వ్యవస్థ తీవ్ర ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటుందని ఆందోళన వ్యక్తం చేశారు.

మాజీ ప్రధాని లిజ్ ట్రస్ హయాంలో జరిగిన పొరపాట్లను చక్కదిద్దుతానని రిషి స్పష్టం చేశారు. ఆర్థిక సుస్థిరత, విశ్వాసం కల్పించడమే తమ ప్రభుత్వ ఏజెండా అని అన్నారు. తక్షణం తమ ప్రభుత్వ పనితీరు మొదలవుతుందని వెల్లడించారు. రిషి సునక్? యూకే ప్రధానిగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా తన అత్తగారు అయిన సుధామూర్తి ట్విట్టర్? వేదికగా శుభాకాంక్షలు తెలిపారు.

జీఎస్టీ ఎత్తివేయాలని నేతన్నల నిరసనలు.. పోస్టుకార్డులు రాసిన ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలు

హైదరాబాద్, అక్టోబర్ 25: చేనేత వస్త్రాలపై కేంద్ర ప్రభుత్వం విధించనున్న జీఎస్టీని ఎత్తివేయాలని మునుగోడు నియోజకవర్గం కొయ్యలగూడెం గ్రామంలోని నేతన్నలు నిరసనలకు దిగారు. ప్రధాని మోదీ జీఎస్టీని ఉప సంహరించేంతవరకు తమ నిరసనలు కొనసాగుతూనే ఉంటాయని ప్రకటించారు. దశాబ్దాలుగా అనేక సమస్యలతో కొట్టుమిట్టాడుతున్న చేనేత రంగాన్ని ఆదుకోవడం పోయి జీఎస్టీ పన్నుల భారంతో మరింత కృంగదీస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమానికి బీ(టీ)ఆర్ఎస్ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, ఎమ్మెల్సీ ఎల్. రమణ ముఖ్య అతిథుగా హాజరై నేతన్నకు మద్దతు తెలియజేశారు. అనంతరం జీఎస్టీ ఎత్తివేయాలని ఉత్తరాలను రాసి పంపించారు. సంస్థాన్ నారాయణపురం చేనేత సహకార సంఘం ఆధ్వర్యంలో తుంగతుర్తి శాసనసభ్యులు డాక్టర్ గాదరి కిశోర్ కుమార్ ప్రధాని మోదీకి పోస్ట్ కార్డును రాశారు.

టీఆర్ఎస్‌లో చేరిన బీజేపీ, కాంగ్రెస్ నాయకులు

హైదరాబాద్, అక్టోబర్ 25:మునుగోడు నియోజకవర్గంలోని నాంపల్లి మండలం ఉప్పరిగూడ, ముదిరాజ్ కాలనీకి చెందిన బీజేపీ, కాంగ్రెస్ నాయకులు టీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా గ్రామాలకు వెళ్లిన రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్య, పాడి పరిశ్రమల అభివృద్ధి, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ఎదుట కాంగ్రెస్‌కు చెందిన వార్డు సభ్యులు పెద్దిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, నాంపల్లి పట్టణ బీజేపీ అధ్యక్షుడు కామిశెట్టి యాదయ్య ఆధ్వర్యంలో మరికొంత మంది ముఖ్యనాయకులు టీఆర్ఎస్‌లో చేరారు.

ఈ సందర్భంగా మంత్రి వారికి కండువాలను కప్పి టీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. మంత్రి మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధి, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారం కావాలంటే ఒక్క టీఆర్ఎస్‌తోనే సాధ్యమవుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కృష్ణారెడ్డి, నాయకులు వెంకన్న గౌడ్, గుర్రం పవన్ కుమార్ గౌడ్, మునుగోడు నియోజకవర్గ పట్టణ అధ్యక్షుడు సత్తయ్య, రమేశ్, బెల్లి సత్తయ్య, కిరణ్, చంద్రమౌళి, శేఖర్, శివారెడ్డి, యాదయ్య, చరణ్, కొండయ్య, గణేష్ తదితరులు పాల్గొన్నారు.



దండుమల్కాపూర్‌ను దత్తత తీసుకుంటున్నా : పీయూసీ చైర్మన్ జీవన్ రెడ్డి

ఆర్మూర్ , అక్టోబర్ 25: దండుమల్కాపూర్ గ్రామాన్ని తాను దత్తత తీసుకుంటున్నానని పీయూసీ చైర్మన్, ఆర్మూర్ ఎమ్మెల్యే, దండుమల్కాపూర్ టీఆర్ఎస్ ఎన్నికల ఇన్‌చార్జి ఆశన్నగారి జీవన్ రెడ్డి ప్రకటించారు.

మునుగోడు నియోజకవర్గ టీఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డిని గెలిపించాలని దండుమల్కాపూర్ లో మంత్రి జగదీష్ రెడ్డి, అభ్యర్థి ప్రభాకర్ రెడ్డితో కలిసి ప్రచారంలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జీవన్ రెడ్డి మాట్లాడుతూ దండుమల్కాపూర్ గ్రామాన్ని నూటికి నూరుశాతం అభివృద్ధి చేసే బాధ్యత తానే తీసుకుంటానని, ఇచ్చిన హామీలన్నింటిని అమలు చేస్తానని మైసమ్మ తల్లి సాక్షిగా ప్రమాణం చేస్తున్నానని తెలిపారు.

డబ్బు సంపాదన తప్ప ఏనాడు ప్రజలను పట్టించుకోని ఒక కాంట్రాక్టర్ కు, నిత్యం ప్రజల మధ్యే ఉండే క్యారెక్టర్ ఉన్న నేతకు మధ్య జరుగుతున్న యుద్ధమని అభివర్ణించారు.

రాజగోపాల్ రెడ్డి 18వేల కోట్ల రూపాయలకు అమ్ముడు పోయాడని విమర్శించారు. దండుమల్కాపూర్ గ్రామంలో అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ కార్యక్రమాలు అందుతున్నాయని పేర్కొన్నారు. గ్రామానికి బస్సు సౌకర్యం లేదంటే మంత్రి జగదీశ్ రెడ్డి, ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్ తో మాట్లాడి గ్రామానికి బస్సులు వేయించానని అన్నారు.

ప్రభాకర్‌రెడ్డి 50వేల మెజారిటీ తో గెలుపు ఖాయమన్నారు.

సకల జనులంతా సారు, కారు, కేసీఆర్ వైపే ఉన్నారని తెలిపారు. తెలంగాణను ఆగం చేసే కుట్రతో బయలు దేరిన బీజేపీ రాకాసి మూకలను తెలంగాణ పొలిమేరలు దాటేవరకు తరిమికొట్టడానికి ప్రజలు సమాయత్తం కావాలని పిలుపునిచ్చారు.

నెలాఖరులో రాయలసీమ గర్జన ర్యాలీ.. 29న ప్రారంభించేందుకు సన్నాహాలు

అమరావతి: అక్టోబర్ 25: రానున్న సార్వత్రిక ఎన్నికలకు ముందు వికేంద్రీకరణ అభివృద్ధి, 3 రాజధానుల ఏర్పాటులో భాగంగా ఈనెల 15న నిర్వహించిన విశాఖ గర్జన విజయవంతమవడంతో అధికార వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలు ఉత్సాహంగా కనిపిస్తున్నారు. విశాఖ గర్జన విజయవంతం అవ్వడం, వికేంద్రీకరణ, మూడు రాజధానుల ఏర్పాటుకు ప్రజల నుండి పెద్ద ఎత్తున మద్దతు లభించడం పార్టీలో విశ్వాసాన్ని పెంచింది. ఈక్రమంలోనే మూడు రాజధానులకు మద్దతుగా అక్టోబర్ 29న తిరుపతిలో విశాఖ గర్జన తరహాలో రాయలసీమ గర్జన ర్యాలీ, సభ నిర్వహించాలని పార్టీ నిర్ణయించింది. అయితే, ఉత్తరాంధ్ర జిల్లాల్లోని ప్రజల నుండి వచ్చిన స్పందనను అదేవిధంగా కొనసాగేలా చూడాలని కూడా పార్టీ నిర్ణయం తీసుకుంది. ఒకవైపు సీమాంధ్ర జిల్లాల్లో మూడు రాజధానుల మద్దతు కోరుతూ ర్యాలీలు, ధర్నాలు నిర్వహిస్తూనే మరోవైపు ఉత్తరాంధ్ర జిల్లాల్లో ఆవేడి తగ్గకుండా ఉండేలా వచ్చే నెలలో భోగాపురం విమానాశ్రయం, గిరిజన యూనివర్సిటీ ఏర్పాటుకు శంకుస్థాపన చేసే కార్యక్రమాన్ని ఎంచుకున్నారు.

ఇందుకు ప్రధాని నరేంద్ర మోడీని ఆహ్వానించేలా ప్రణాళికలు రూపొందిస్తున్నారు. ప్రధాని అపాయింట్‌మెంట్ కోసం ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఇప్పటికే ప్రధాని కార్యాలయానికి సమాచారం పింపినట్లు తెలుస్తోంది. ఈనేపథ్యంలో అటు ఉత్తరాంధ్ర జిల్లాలతోపాటు ఇటు సీమ జిల్లాల్లోనూ మూడు రాజధానుల అంశంపై వేడి తగ్గకుండా వ్యూహాత్మకంగా ముందుకు సాగుతున్నారు సీఎం జగన్.

ఈనెల 29న తిరువతిలో రాయలసీమ గర్జన ర్యాలీ నిర్వహించబోతున్నారు. దీనిపై తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి, పార్టీలోని ఇతర నేతలు రాయలసీమ నేతలతో సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో మూడు రాజధానుల ఏర్పాటువల్ల రాయలసీమ అభివృద్ధికి అవకాశం ఉంటుందని నేతలు ఒక అభిప్రాయానికి వచ్చినట్లు చెబుతున్నారు. రాయలసీమ నాయకులు శ్రీబాగ్ ఒడంబడికలోని ప్రతి అక్షరాన్ని అమలు చేయాలని కోరుతున్నారు. అంతేకాకుండా వికేంద్రీకరణ అంశాన్ని, దానివల్ల జరిగే అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు జాయింట్ యాక్షన్ కమిటీని ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. విశాఖపట్నంలో జరిగిన కార్యక్రమం మాదిరిగానే కృష్ణాపురం ఠాణా నుంచి మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం సెంటర్ వరకు రాయలసీమ గర్జన ర్యాలీ నిర్వహించి అక్టోబర్ 29న తిరుపతిలో బహిరంగ సభ నిర్వహించాలని నేతలు నిర్ణయించారు. వివిధ రంగాలకు చెందిన ప్రముఖులను ఆహ్వానించి వికేంద్రీకరణ ఆవశ్యకతను చాటిచెప్పాలని నిర్ణయించారు.

మూడుపై స్ఫూర్తి నింపుతున్న నేతలు

వీలైనంత త్వరగా వైజాగ్ నుంచి రాష్ట్ర పరిపాలన పనులు ప్రారంభిస్తామని ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి పార్టీ నేతలు, కార్యకర్తలకు స్పష్టం చేశారు. అదే క్రమంలో ముఖ్యమంత్రి ఇటీవల రైతు భరోసా రెండో విడత నిధులు విడుదల సందర్భంగా కూడా మూడు రాజధానుల అంశాన్ని ప్రస్తావించారు. ఇక మంత్రులు, ఎమ్మెల్యేలు ఇతర నాయకులైతే మూడు రాజధానుల మీద ప్రతి రోజూ ప్రకటనలు చేస్తూనే వస్తున్నారు. ఈక్రమంలోనే ప్రభుత్వ కార్యాలయాలను వైజాగ్‌కు తరలించడం ద్వారా ఎన్నికలకు ముందు పరిపాలన వికేంద్రీకరణ అమల్లోకి వస్తుందని, 2024 ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ క్లీన్‌స్వీప్ చేసేందుకు పార్టీ నాయకులు, కార్యకర్తలు అంకితభావంతో కృషి చేయాలని సీఎం, సజ్జల వంటి నేతలు పదే పదే కోరుతున్నారు. అందులో భాగంగానే ఇరు ప్రాంతాల్లోనూ వేడి తగ్గకుండా ఉండేలా సమాంతరంగా కార్యక్రమాల నిర్వహణకు ప్లాన్‌చేస్తున్నారు.

మిషన్ 175 లక్ష్యంగా అడుగులు

రాష్ట్రంలో రెండోసారి అధికారం చేపట్టాలని ధృఢంగా నిర్ణయం తీసుకున్న సీఎం జగన్ ఆమేరకు వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నారు. ఒకవైపు పార్టీని గాడిలో పెడుతూనే మరోవైపు పరిపాలనపై పట్టు సాధిస్తూ వస్తున్నారు. ఆయన ఇచ్చిన హామీ మేరకు సంక్షేమ పథకాలకు నిధులు సమకూరుస్తూనే ఆయన ఎన్నికలకు వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నారు. ఎమ్మెల్యేలను వైఎస్సార్‌సీపీ నుంచి సస్పెండ్ చేయడం ద్వారా పార్టీ అంతర్గత సమస్యలను పరిష్కరించడం ప్రారంభించారు. గ్రూపిజం మరియు అంతర్గత తగాదాలు మిషన్ 175 లక్ష్యాన్ని సాధించే దిశగా పార్టీ ప్రణాళికలు మరియు వ్యూహాలకు పదును పెడుతున్నారు. ఇందులో భాగంగానే రాయలసీమ గర్జన ర్యాలీ రూపుదిద్దుకున్నట్లు స్పష్టంగా అర్థమౌతోంది . ఇదే తరహాలో మరికొన్ని వ్యూహాలను తెరపైకి తీసుకొచ్చే అవకాశముందని పార్టీ వర్గాల ద్వారా తెలుస్తోంది.

స్వచ్ఛతా ప్రచారం మరియు ప్రత్యేక ప్రచారం 2.0లో పాల్గొన్న ఆర్థిక వ్యవహారాల విభాగం

న్యూఢిల్లీ, అక్టోబర్ 25:ఆర్థిక మంత్రిత్వ శాఖ డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎకనామిక్ అఫైర్స్ (డీఈఏ) దాని సీపీఎస్ఈ, అనుబంధిత, స్వయంప్రతిపత్త సంస్థలతో కలిసి అక్టోబర్ 2 నుండి అక్టోబర్ 31 వరకు పెండింగ్‌లో ఉన్న అంశాల (ఎస్సిపిడిఎం) పరిష్కారానికి స్వచ్ఛత ప్రచారం, ప్రత్యేక ప్రచారం 2.0లో చురుకుగా పాల్గొంటోంది.

ప్రత్యేక ప్రచారం 2.0 సమయంలో, డిఈఏ లక్ష్యం పరిశుభ్రత డ్రైవ్, పాత రికార్డులను తొలగించడం, వీఐపి సూచనలు, పార్లమెంట్ హామీలు, పీఎంఓ/రాష్ట్ర ప్రభుత్వాల నుండి సూచనలు, ప్రజా ఫిర్యాదులు, మొదలైన వాటికి సంబంధించి పెండింగ్ అంశాలను పరిష్కరించడం.

డిఇఎ కార్యదర్శి స్థాయిలో సమీక్షతో సహా అనేక రౌండ్ల సమావేశాలు జరిగాయి. కార్యకలాపాలను సమన్వయం చేయడానికి, ప్రచారాన్ని విజయవంతం చేయడానికి క్షేత్ర స్థాయిలో బృందాలను ఏర్పాటు చేశారు. ప్రచార సమయంలో, నార్త్ బ్లాక్ కారిడార్‌ల సుందరీకరణ, గదుల పునరుద్ధరణను డిఈఏ చేపట్టింది.

సిపిఎస్ఈ ద్వారా డిఈఏ - సెక్యూరిటీ ప్రింటింగ్ అండ్ మింటింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (ఎస్పిఎంసిఐఎల్) దాని 10 సైట్‌లలో విస్తృతమైన పరిశుభ్రత డ్రైవ్ చేపట్టారు.

నిలకడ లేని వ్యక్తులు కోమటిరెడ్డి బ్రదర్స్ : ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి

హైదరాబాద్, అక్టోబర్ 25: కోమటిరెడ్డి బ్రదర్స్ నిలకడ లేని వ్యక్తులని , అన్నదమ్ములిద్దరూ కోవర్ట్ రాజకీయాలకు కేరాఫ్ అడ్రస్ అని నల్లగొండ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి విమర్శించారు. మంగళవారం మునుగోడు మండలంలోని గూడపూర్ లో ఇంటింటికి వెళ్లిఎన్నికల ప్రచారం నిర్వహించారు. రాజకీయ స్వార్థం తప్ప ప్రజల సమస్యలు పట్టని రాజగోపాల్ రెడ్డినిఎన్నికల్లో ఓడిస్తేనే మునుగోడు అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు.

రాష్ట్రంలోని నియోజకవర్గాల అభివృద్ధిని చూస్తే ఆనందం కలుగుతుందని మునుగోడు దీనస్థితిని చూస్తే బాధేస్తుందన్నారు. దీనికి కారణమైన రాజగోపాల్ రెడ్డికి మునుగోడు ప్రజల ఉసురు తగులుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ అమలు చేస్తున్న పథకాలు గడపగడపకు అందుతున్నాయని పేర్కొన్నారు. పల్లె ప్రకృతి వనాలు, డంపింగ్ యార్డులు, స్మశాన వాటికలు, హరితహారం మొక్కలతో పల్లెలు కొత్త శోభను సంతరించుకున్నాయని వెల్లడించారు.

తెలంగాణ మాదిరిగా దేశాన్ని కూడా అభివృద్ధి చేయాలని తపనతో ఉన్న సీఎం కేసీఆర్ కు మునుగోడు నుంచి బలం ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. టీఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, వంగాల సహదేవరెడ్డి, టీఆర్ఎస్వీ నాయకులు జిల్లా శంకర్, కనగల్ ఎంపీపీ కరీం పాషా, వైస్ ఎంపీపీ రామగిరి శ్రీధర్ రావు సర్పంచులు భైరవుని ఎంకన్న, అయితగొని యాదయ్య, కడారి కృష్ణయ్య, యాదయ్య దొటి శీను, ఎర్ర మాద వెంకటరెడ్డి, ఎర్రబెల్లి నర్సిరెడ్డి, మల్లికంటి రాజు, గూడపూర్ సర్పంచి కంచి జ్యోతి, దిందే మల్లేశ్, నన్నూరి భూపతి రెడ్డి, కొంగలి శివ, జంపుల నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

నదిలో గల్లంతైన ఉపాధ్యాయుడి కోసం ముమ్మర గాలింపు

మంచిర్యాల, అక్టోబర్ 25: మంచిర్యాల జిల్లా కోటపల్లి మండలం ఎర్రాయిపేట గ్రామం సమీపంలోని గోదావరి నదిలో గల్లంతైన ఉపాధ్యాయుడు కోసం గాలింపు చర్యలను పోలీసులు ముమ్మరం చేశారు. ప్రైవేట్ పాఠశాలలో ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న బిజూ, టోని అనే ఇద్దరూ నిన్న సాయంత్రం గోదావరి నదిలో స్నానానికి వెళ్లి గల్లంతయ్యారు. వీరిలో బిజూ మృతదేహం నిన్ననే లభించింది. నదిలో గల్లంతైన మరో ఉపాధ్యాయుడు టోని కోసం నాటు పడవలు, గజ ఈతగాళ్లతో గాలింపు ముమ్మరం చేశారు. గోదావరి కోటపల్లి ఎస్ఐ వెంకట్ పర్యవేక్షణలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. కాగా నిన్న లభించిన బిజూ మృతదేహానికి పోస్టుమార్టం అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించారు.

ఈశాన్య రాష్ట్రాలను వణికిస్తున్న సిత్రాంగ్.. మేఘాలయా, మిజోరంలో రెడ్ అలర్ట్

హైదరాబాద్, అక్టోబర్ 25: ఈశాన్య రాష్ట్రాలను సిత్రాంగ్ తుఫాన్ వణికిస్తున్నది. అసోం, పశ్చిమ బెంగాల్ సహా మేఘాలయ, మిజోరంలో జోరుగా వానలు కురుస్తున్నాయి. పలు ప్రాంతాలను వరదలు ముంచెత్తాయి. సిత్రాంగ్ కారణంగా నాలుగు రాష్ట్రాల్లో రెడ్ అలర్ట్ జారీ చేశారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు సూచిస్తున్నాయి. సోమవారం బంగ్లాదేశ్‌లో విధ్వంసం సృష్టించిన తుఫాన్.. అక్కడ దాదాపు 11 మందిని బలిగొన్నది.

బంగ్లాదేశ్ తీర ప్రాంతాన్ని తాకిన అనంతరం సిత్రాంగ్ తుఫాను భారతదేశాన్ని తాకింది. అసోం, మేఘాలయ, మిజోరం, త్రిపురలో వాతావరణ శాఖ (ఐఎండీ) రెడ్ అలర్ట్ ప్రకటించింది. ఈ రాష్ట్రాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నదని హెచ్చరించింది. మరోవైపు త్రిపుర, అసోం, అరుణాచల్ ప్రదేశ్, మిజోరాం, మణిపూర్, నాగాలాండ్ మీదుగా గంటకు 100-110 కి.మీ వేగంతో గాలులు వీస్తున్నాయి. ఇదే సమయంలో పశ్చిమ బెంగాల్, ఒడిశా, అసోంలోని అనేక జిల్లాల్లో వర్షాలు కురుస్తున్నాయి. గౌహతిలో మంగళవారం కురిసిన వర్షానికి రోడ్లన్నీ జలమయమయ్యాయి. అధికారులు అప్రమత్తంగా ఉండి ప్రజల యోగక్షేమాలపై దృష్టిపెట్టాలని పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ కోరారు. 24 పరగణాల జిల్లాలోని బక్ఖాలీ బీచ్‌లో ఎన్‌డీఆర్ఎఫ్ బృందాలను ఇప్పటికే మోహరించారు.

ఇలాఉండగా. బంగ్లాదేశ్‌లో సిత్రాంగ్ తుఫాన్ వాయుగుండం అల్పపీడనంగా మారిందని వాతావరణ శాఖ తెలిపింది. మంగళవారం తెల్లవారుజామున బంగ్లాదేశ్ తీరం వద్ద తినాకోనా ద్వీపం, బరిసాల్ సమీపంలోని శాండ్‌విచ్ మధ్య దాటింది. సోమవారం రాత్రి 11.30 గంటలకు తుఫాను కేంద్రం ఢాకాకు తూర్పున 40 కి.మీ దూరంలో కోస్తా బంగ్లాదేశ్‌పై ఉన్నది. అంతకుముందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంతోపాటు 7 రాష్ట్రాలకు వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది.

టీచర్ల మెడపై 'ఫేషియల్' కత్తి, ఒక్క నిమిషం లేటుకే నోటీసులు..

అమరావతి: అక్టోబర్ 25:ఫేషియల్ యాప్ ద్వారా హాజరు వేసే విధానంలో తమపై వేధింపుల ఉంటాయని ఉపాధ్యాయులు ఆందోళన చెందినట్లుగానే జరగుతోంది. తమ సొంత డివైజ్‌ల ద్వారా ఫేషియల్ యాప్‌లో హాజరు వేయడంపై ప్రభుత్వం తమకు కొన్ని వెసులు బాట్లు ఇచ్చిందని, తీరా వాటి అమలును ఇప్పుడు తుంగలో తొక్కుతున్నారని ఉపాధ్యాయులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఫేసియల్ యాప్ ద్వారా హాజరు వేయడంలో పది నిమిషాల గ్రేస్ పీరియడ్ ఇస్తామని ముందు ప్రభుత్వం హామీనిచ్చింది. ఇక మూడు సార్లు గనుక ఆలస్యమయితే ఒక సగం రోజు క్యాజువల్ లీవ్‌ను కట్ చేయడానికి ఒప్పుకుంది. తాజాగా మాత్రం గుంటూరు జిల్లాలోని అచ్చంపేట జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో ఒక్క నిమిషం లేటు చేసినందుకే నోటీసులు జారీ చేశారు. మొత్తం తొమ్మిది మందికి నోటీసులు ఇవ్వగా ఇందులో ఇద్దరు ఒక నిమిషం లేటుకాగా, ఇద్దరు రెండు నిమిషాలు, ఒకరు మూడు నిమిషాలు, ముగ్గురు ఐదు నిమిషాలు, ఒకరు 20 నిమిషాలు లేటుగా వచ్చారు. ప్రభుత్వం అంగీకరించి వెలువరించిన ఉత్తర్వుల ప్రకారమైతే వీరికి నోటీసలు ఇవ్వడానికి వీల్లేదు. పది నిమిషాల గ్రేస్ పీరియడ్ ఉంది. ఆలోపు ఫేషియల్ యాప్‌లో హాజరు వస్తే సరిపోతుంది. ఒక్కరు తప్ప మిగిలిన ఎనిమిది మంది 10 నిమిషాల లోపే హాజరు నమోదు చేశారు. కానీ వారికి కూడా నోటీసులు జారీ చేశారు.

దీనిపై స్థానిక డి.ఇ.వోతో ఉపాధ్యాయ సంఘాలు మాట్లాడినప్పటికీ నోటీసులు ఉపసంహరించుకునేందుకు ససేమిరా అంటున్నారు. ఫేషియల్ రికగ్నిషన్ యాప్ ద్వారా హాజరు నమోదు చేయడం తమకు ఎప్పటికైనా సమస్యగానే ఉంటుందని ఉపాధ్యాయులు ఆందోళన చెందుతున్నారు. తమ డివైజ్‌లో ప్రాబ్లం ఉన్నా, నెట్‌వర్క్‌లో ప్రాబ్లం ఉన్నా తామే ఇబ్బంది పడాల్సి వస్తుందని ఆందోళన చెందుతున్నారు. . తమపై కక్ష పాధించడానికి పై అధికారులకు, ప్రభుత్వానికి ఇదో ఆయుధంగా ఉపయోగపడే అవకాశం ఉందని అంటున్నారు. అచ్చంపేటలోనూ అదే జరిగిందని, పది నిమిషాల గ్రేస్ పీరియడ్ ఇస్తూ ప్రభుత్వ ఉత్తర్వులు ఉన్నప్పటికీ నోటీసులు ఇచ్చారని అంటున్నారు. తాము వద్దంటున్నా బలవంతంగా తమపై ఈ విధానం రుద్దారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

వేములవాడ రూరల్‌లో పోలీస్‌ల ర్యాలీ

రాజన్న సిరిసిల్ల, అక్టోబర్ 25: (నేటినిజం ప్రతినిధి): వేములవాడ రూరల్ మండలం చెక్కపల్లి గ్రామం లో పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా రూరల్ ఎస్సై నాగరాజు ఆధ్వర్యంలో సైకిల్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా రూరల్ ఎస్ ఐ నాగరాజు మాట్లాడుతూ విధి నిర్వహణలో అసువులు బాసిన పోలీస్ అమరవీరుల జ్ఞాపకార్థం సైకిల్ ర్యాలీ నిర్వహించడం జరిగింది అని ప్రజలు కూడా పోలీస్ ల త్యాగాలను స్మరిస్తున్నారు అని, ర్యాలీ లో గ్రామ ప్రజలు, యువత ప్రజా ప్రతినిధులు చాలా ఉత్సహం గా పాల్గొన్నారు అని, ఈ నెల 27 వ తేదీ న నిర్వహించే రక్త దాన శిబిరం లో వేములవాడ రూరల్ మండల యువత అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమం ను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో చెక్కపల్లి గ్రామ సర్పంచ్ జైపాల్ రెడ్డి, పోలీస్ సిబ్బంది రాజశేఖర్, శ్రీనివాస్, నాగరాజు, గ్రామ ప్రజలు, గ్రామ యువత,యువ ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

బండి హరినాథ్ కుటుంబానికి పరామర్శ

భద్రాద్రికొత్తగూడెం, అక్టోబర్ 25 (నేటినిజం ప్రతినిధి) :20 సంవత్సరాల క్రితం ఆళ్లపల్లి పోలీస్ స్టేషన్లో కానిస్టేబుల్ గా విధులు నిర్వర్తిస్తూ మావోయిస్టుల దాడిలో మృతి చెందిన బండి హరినాద్ కుటుంబ సభ్యులను పాల్వంచ డిఎస్పీ సత్యనారాయణ పరామర్శించారు. ప్రస్తుతం పాల్వంచ పట్టణ పరిధిలోని బొల్లోరుగూడెంలో నివాసముంటున్న బండి హరినాద్ సతీమణి రాజ్యలక్ష్మి, కుమారుడు అమృత్ సాయినాద్, కుమార్తె తేజస్వి లను పరామర్శించారు. అనంతరం హరినాథ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ పోలీస్ అమరవీరుల కుటుంబాలకు ఎలాంటి సమస్యలు ఎదురైనా తమను సంప్రదించవచ్చని అన్నారు. పోలీస్ అమరవీరుల త్యాగాల ఫలితమే ప్రస్తుతం సమాజంలో మనం ప్రశాంతంగా జీవిస్తున్నామని, వారి త్యాగాలను ఎప్పటికీ మరిచిపోకూడదని అన్నారు.

ఈ కార్యక్రమంలో పాల్వంచ సీఐ నాగరాజు, ఎస్సై నరేష్, సిబ్బంది పాల్గొన్నారు.

ఇండియన్ స్పేస్ అసోసియేషన్ భారతదేశంలో అంతరిక్ష పర్యావరణ వ్యవస్థను అభివృద్ధి చేయడం"పై నివేదిక ఆవిష్కరణ

హైదరాబాద్, అక్టోబర్ 25: తన 1వ వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకుని, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ గత సంవత్సరం ప్రారంభించిన భారతదేశంలోని అంతరిక్ష ఉపగ్రహ కంపెనీల అపెక్స్ ఇండస్ట్రీ అసోసియేషన్ (ఇండియన్ స్పేస్ అసోసియేషన్ తమ నివేదికను ఆవిష్కరించింది. 'ఇండియన్ స్పేస్ కాన్క్లేవ్‌లో ఇవై సహకారంతో "భారతదేశంలో అంతరిక్ష పర్యావరణ వ్యవస్థను అభివృద్ధి చేయడం: సమగ్ర వృద్ధిపై దృష్టి సారించడం". ఈ నివేదిక భారతదేశంలో అంతరిక్ష పర్యావరణ వ్యవస్థ యొక్క అభివృద్ధి చెందుతున్న డైనమిక్‌లను ముందుకు తీసుకువస్తుంది. దేశంలోని అంతరిక్ష ఆర్థిక వ్యవస్థ యొక్క దృక్పథాన్ని దేశంలో సామాజిక-ఆర్థిక అభివృద్ధిని వేగవంతం చేసే సామర్థ్యాన్ని పంపొందిస్తుంది ఈ కార్యక్రమంలో డాక్టర్ జితేంద్ర సింగ్, ఎంఓఎస్, మినిస్ట్రీ ఆఫ్ ఎర్త్ సైన్సెస్, స్పేస్, సైన్స్ అండ్ టెక్నాలజీ, ప్రధాన మంత్రి కార్యాలయం; ఎస్ సోమనాథ్, కార్యదర్శి, డిఒఎస్ ఛైర్మన్ ఇస్రో, పరిశ్రమ నాయకులు పాల్గొన్నారు. న్యూఢిల్లీలోని సర్ మానేక్షా కేంద్రంలోని 'ఇండియన్ స్పేస్ కాన్క్లేవ్' డిఫెన్స్ స్పేస్‌లో ఆత్మనిర్భర్ భారత్ వంటి విషయాలపై ఉద్దేశ్యపూర్వకంగా పరిశ్రమల ప్రముఖుల భాగస్వామ్యానికి సా?క్షాత్‌కరించింది, దేశం యొక్క 5టి డాలర్ ఆర్థిక వ్యవస్థ వృద్ధిని గ్రహించి, సామాన్యులకు వెసులుబాటును కల్పిస్తుంది. కాన్క్లేవ్ తర్వాత ప్రముఖ స్పేస్ స్టార్టప్‌ల. విద్యాసంస్థలకు చెందిన 24 మంది ఎగ్జిబిటర్లు తమ ఉత్పత్తులు. సమర్పణలను ప్రదర్శిస్తూ 2-రోజుల ప్రదర్శనను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఐఎస్‌పిఏ- చైర్మన్ జయంత్ డి పాటిల్ మాట్లాడుతూ ప్రధాన మంత్రి ప్రారంభించినప్పటి నుండి ఐఎస్‌పిఏ విధాన సంప్రదింపులు, పరిశ్రమల ప్రముఖులతో చర్చలకు సంబంధించి మొదటి సంవత్సరంలో గణనీయమైన పురోగతిని సాధించిందని ఆయన అన్నారు. చర్చలలో వివిధ మంత్రిత్వ శాఖలు, సంస్థల నుండి వచ్చిన మద్దతును మా సభ్యుల భాగస్వామ్యాన్ని మేము స్వాగతిస్తున్నాము అని అన్నారు. ఐఎస్‌పిఏ అనేది 50 మంది సభ్యుల బలమైన సంఘం అని చెప్పడానికి గర్వపడుతున్నాము, ఇది సంవత్సరానికి కేవలం 7 మంది సభ్యుల నుండి మాత్రమే ప్రారంభమవుతుంది. ఒక సంవత్సరం విషయం. ఈ సందర్భంగా డాక్టర్ జితేంద్ర సింగ్, . ఎమ్ఒ ఎస్ మినిస్ట్రీ ఆఫ్ ఎర్త్ సైన్సెస్, స్పేస్, సైన్స్ అండ్ టెక్నాలజీ, ప్రధానమంత్రి కార్యాలయం ఇలా అన్నారు "గత ఒక సంవత్సరంలో అంతరిక్ష రంగంలో సాధించిన ఈ మొత్తం వ్యాయామానికి గొప్ప క్రెడిట్ గత కొన్ని సంవత్సరాలుగా పొడిగించడమేనని నేను భావిస్తున్నాను. ఈ సందర్భంగా, డిఒఎస్ కార్యదర్శి ఇస్రో ఛైర్మన్ఎస్ సోమనాథ్ మాట్లాడుతూ, "భారతదేశం యొక్క అంతరిక్షాన్ని కార్యకలాపాల స్థాయిని మరింత పెద్దదిగా చేయడమే మా లక్ష్యం. భారతదేశం మనం అంతరిక్ష రంగాన్ని తదుపరి స్థాయికి తీసుకెళ్లాల్సిన స్థితికి చేరుకుంది ఇక్కడే అత్యంత ముఖ్యమైన భాగమైన నాలెడ్జ్ బేస్ ఉన్న స్థలాన్ని తెరవాలనే మొత్తం ఆలోచన. ఇవై ఎమర్జింగ్ మార్కెట్స్ టిఎమ్‌టి లీడర్ ప్రశాంత్ సింఘాల్ మాట్లాడుతూ, ఐఎస్‌పిఏ మొదటి వార్షికోత్సవం సందర్భంగా భారతదేశంలో అంతరిక్ష పరిశ్రమకు దాని సహకారాన్ని అభినందిస్తున్నాను అని అన్నారు.

కరీంనగర్‌ను క్లీన్ అండ్ గ్రీన్‌గా అభివృద్ధి చేయాలి

-ఆక్రమణలపై ఉపేక్షించక చర్యలకు సన్నద్ధం

-త్వరితంగా కేబుల్ బ్రిడ్జి పనులు పూర్తిచేయాలి

-పార్కు, ఐలాండ్ లకు డిపిఆర్ సిద్ధం చేయండి

-రాష్ట్ర బీసి సంక్షేమ పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్

కరీంనగర్, అక్టోబర్ 25:నగరాన్ని పరిశుభ్రతతో అందంగా ఆకర్షనీయంగా క్లీన్ అండ్ గ్రీన్ కరీంనగర్ గా అభివృద్ధి చేయాలని రాష్ట్ర బీసి సంక్షేమ పౌ మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మున్సిపల్, ఆర్ అండ్ బి ఇంజనీంగ్ శాఖలతో పాటు గుత్తేదారులతో మానేరు రివర్ ఫ్రంట్, కేబుల్ బ్రిడ్జీ నిర్మాణం మరియు ఐలాండ్ పనులపై జిల్లా కలెక్టర్ తో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, కరీంనగర్ నగరాన్ని పచ్చదనం, పరిశుభ్రతతో కూడిన క్లీన్ అండ్ గ్రీన్ కరీంనగర్ గా తీర్చిదిద్దాలని తెలిపారు. కమాన్ నుండి బద్దం ఎల్లారెడ్డి విగ్రహం వరకు పైపులైను, రొడ్డు నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తిచేయాలని తెలిపారు. అప్రోచ్ రోడ్డు, సెంట్రల్ లైటింగ్ మరియు మానేరు రివర్ ఫ్రంట్ పనుల ప్రగతిపై గుత్తేదారులు, అధికారులను అడిగి తెలుసుకున్నారు. డిసెంబర్ 31 నాటికి కేబుల్ బ్రిడ్జి ని ప్రయాణానికి సిద్ధం చేయాలని, మరుసటి రోజుకు లైటింగ్ పనులు పూర్తిచేయాలని సూచించారు. సదాశివపల్లి వద్ద పనులు పూర్తిచేయాలని, రాత్రింబవళ్లు పనులు జరిగేలా చూడాలని పనులకు అవసరమైన నిధులు అందుబాటులో ఉన్నాయని పెర్కొన్నారు. నగరంలో అక్రమణలకు అస్కారం లేకుండా చూడాలని, నూతనంగా ఏర్పాటు చేసిన మార్కెట్ లలో కూరగాయల విక్రయాలు జరిగేలా చూడాలని పేర్కొన్నారు. నగరంలో గీతాభవన్ చౌరస్తా, చోక్కారావు విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన ఐడిల్ లా నగరంలోని పద్మానగర్, కాపువాడ, హెచ్ఆర్ కే, సదాశివపల్లి డౌన్, సదాశివపల్లి టు వరంగల్ రోడ్, సిక్కువాడి మొదలగు ప్రాంతాలలో సరికొత్తగా ఐడిల్ ఏర్పాటుకు ప్రణాళికలను సిద్ధం చేయాలని అదే విధంగా డిసబుల్ పార్కు నిర్మాణాలకు డిపిఆర్ లను సిద్ధం చేయాలని అన్నారు. నగరాన్ని బెంగుళూరు వంటి మహనగరాలకు ధీటుగా అందంగా ఆకర్షనీయంగా పచ్చదనం పరిశుభ్రతలతో కూడిన కరీంనగర్ గా తీర్చిదిద్దడంలో అధికారులు సమన్వయంతో పనిచేయాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో నగర మేయర్ సునీల్ రావు, జిల్లా కలెక్టర్ ఆర్.వి. కర్ణన్, అదనపు కలెక్టర్లు జి.వి. శ్యాంప్రసాద్ లాల్, గరిమా అగర్వాల్, నగర వైస్ ఛైర్మెన్ చల్లా స్వరూప రాణి హరి శంకర్, మున్సిపల్ కమిషనర్ సేవా ఇస్లావత్, ఆర్డిఓ ఆనంద్ కుమార్, విద్యాశాఖాధికారి జనార్దన్ రావు,ఈ ఈ ఆర్ అండ్ బి సాంబశివ రావు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, గుత్తేదారులు తదితరులు పాల్గొన్నారు.

మునుగోడు ఉపఎన్నికకై ఉద్యమకారుడి సైకిల్ యాత్ర : తూతిక ప్రకాష్

- తెలంగాణ ఉద్యమకారుడి సైకిల్ యాత్ర 750 కిలోమీటర్ల చేరువలో మంత్రి పువ్వాడని కలిసిన తూతిక ప్రకాష్

- జన చైతన్య సైకిల్ యాత్ర బేస్ అని మంత్రి కితాబు

ఖమ్మం, అక్టోబర్ 25: (నేటినిజం ప్రతినిధి): మునుగోడు నియోజకవర్గంలో ఓటర్లను తన పాటలతో చైతన్య పరుస్తూ కెసిఆర్ పై తనకున్న అభిమానాన్ని సైకిల్ యాత్ర ద్వారా చేరుకున్నారు ఫ్లూటిస్ట్ ప్రకాష్.

మునుగోడు జోరుగా సాగుతున్న ఉపఎన్నికల ప్రచారంలో ఉన్న మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ని ప్రకాష్ కలిశారు.

ఖమ్మంజిల్లా వాసైన తూటిక ప్రకాష్ కొర్టికల్ గ్రామంలో మంత్రి పూవ్వాడని కలిసి తన యాత్ర విశేషాలను తెలియజేశారు. మునుగోడు లో తెరాస పార్టీ ఘన విజయం సాదిస్తుంది అని జోస్యం చెప్పారు.

ప్రజల్లో కేసీఆర్ పట్ల అమితమైన గౌరవాన్ని చూసా, రానున్న ఎన్నికల్లో రాష్ట్ర రాజకీయాల్లో ప్రజల మనసుల్లో టిఆర్ఎస్ ఉందని బలంగా తెలుస్తుందన్నారు. ప్రజలు అభిమానించే పార్టీగా టిఆర్ఎస్ ప్రజల మనస్సుని చూరగొన్నదని పేర్కొన్నారు.

కేంద్ర గనుల శాఖలో కొత్తగా ఉద్యోగాలు పొందిన 88 మందికి నియామక పత్రాలు అందజేసిన ప్రధాన మంత్రి

న్యూఢిల్లీ, అక్టోబర్ 25:కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రోజ్‌గార్ మేళాలో భాగంగా, తొలి విడతలో, ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ చేతుల మీదుగా శనివారం (2022 అక్టోబరు 22) పంపిన నియామక పత్రాలను కేంద్ర గనుల శాఖలో కొత్తగా ఉద్యోగాలు పొందిన 88 మంది అభ్యర్థులు అందుకున్నారు. గనుల మంత్రిత్వ శాఖలో ఉద్యోగాలు పొందిన 88 మంది అభ్యర్థులకు దేశవ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో నిర్వహించిన రోజ్‌గార్ మేళాల్లో కేంద్ర మంత్రులు నియామక పత్రాలను అందజేశారు. ఖాళీలన్నింటినీ భర్తీ చేయడానికి దీని ద్వారా ఒక ముందడుగు పడింది.

కేంద్ర ప్రభుత్వంలో ఖాళీగా ఉన్న 10 లక్షల పోస్టులను భర్తీ చేస్తామని ప్రధాన మంత్రి చేసిన ప్రకటన ప్రకారం, అన్ని కేంద్ర ప్రభుత్వ మంత్రిత్వ శాఖలు/విభాగాలు యుద్ధ ప్రాతిపదికన అన్ని ఖాళీలను భర్తీ చేయాలి. 2022 జులైలో మొదలైన ఈ ప్రక్రియను ఆయా మంత్రిత్వ శాఖలు/విభాగాలు 2023 డిసెంబర్‌లోగా ముగించాలి. గనుల మంత్రిత్వ శాఖలో మొత్తం 4,673 ఉద్యోగ ఖాళీలు ఉన్నాయి. నేరుగా, పదోన్నతుల ద్వారా వీటిని భర్తీ చేస్తారు.

2022 జులైలో నియామ కాల కార్యక్రమాన్ని ప్రారంభించిన గనుల మంత్రిత్వ శాఖ, 2022 సెప్టెంబర్‌తో ముగిసిన మొదటి త్రైమాసికంలో ఇప్పటికే 127 నియామక పత్రాలను జారీ చేసింది. ద్వైమాసిక ప్రాతిపదికన 'యూనిఫైడ్ ఇంటిగ్రేటెడ్ డిజిటల్ ఇష్యూయన్స్' ద్వారా నియామక పత్రాలను జారీ చేయా లని ఇప్పుడు నిర్ణయించారు. తాజాగా ఇచ్చిన పత్రాలతో కలిపి, నియామక కార్యక్రమం ప్రారంభించినప్పటి నుంచి గనుల మంత్రిత్వ శాఖ జారీ చేసిన మొత్తం నియామక పత్రాల సంఖ్య 215కి చేరుకుంది. అన్ని ఖాళీలను 2023 డిసెంబర్ నాటికి భర్తీ చేసే కార్యాచరణ ప్రణాళిక మంత్రిత్వ శాఖ చేతిలో ఉంది.

ఆర్థిక వ్యవస్థ 2025 నాటికి యూఎస్ డాలర్స్13బి వృద్ధికి సిద్ధం

హైదరాబాద్, అక్టోబర్ 25:తన 1వ వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకుని, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ గత సంవత్సరం ప్రారంభించిన భారతదేశంలోని అంతరిక్ష ఉపగ్రహ కంపెనీల అపెక్స్ ఇండస్ట్రీ అసోసియేషన్ (ఇండియన్ స్పేస్ అసోసియేషన్ తమ నివేదికను ఆవిష్కరించింది. 'ఇండియన్ స్పేస్ కాన్క్లేవ్‌లో ఇవై సహకారంతో "భారతదేశంలో అంతరిక్ష పర్యావరణ వ్యవస్థను అభివృద్ధి చేయడం: సమగ్ర వృద్ధిపై దృష్టి సారించడం". ఈ నివేదిక భారతదేశంలో అంతరిక్ష పర్యావరణ వ్యవస్థ యొక్క అభివృద్ధి చెందుతున్న డైనమిక్‌లను ముందుకు తీసుకువస్తుంది. దేశంలోని అంతరిక్ష ఆర్థిక వ్యవస్థ యొక్క దృక్పథాన్ని దేశంలో సామాజిక-ఆర్థిక అభివృద్ధిని వేగవంతం చేసే సామర్థ్యాన్ని పంపొందిస్తుంది ఈ కార్యక్రమంలో డాక్టర్ జితేంద్ర సింగ్, ఎంఓఎస్, మినిస్ట్రీ ఆఫ్ ఎర్త్ సైన్సెస్, స్పేస్, సైన్స్ అండ్ టెక్నాలజీ, ప్రధాన మంత్రి కార్యాలయం; ఎస్ సోమనాథ్, కార్యదర్శి, డిఒఎస్ ఛైర్మన్ ఇస్రో, పరిశ్రమ నాయకులు పాల్గొన్నారు. న్యూఢిల్లీలోని సర్ మానేక్షా కేంద్రంలోని 'ఇండియన్ స్పేస్ కాన్క్లేవ్' డిఫెన్స్ స్పేస్‌లో ఆత్మనిర్భర్ భారత్ వంటి విషయాలపై ఉద్దేశ్యపూర్వకంగా పరిశ్రమల ప్రముఖుల భాగస్వామ్యానికి సా?క్షాత్‌కరించింది, దేశం యొక్క 5టి డాలర్ ఆర్థిక వ్యవస్థ వృద్ధిని గ్రహించి, సామాన్యులకు వెసులుబాటును కల్పిస్తుంది. కాన్క్లేవ్ తర్వాత ప్రముఖ స్పేస్ స్టార్టప్‌ల. విద్యాసంస్థలకు చెందిన 24 మంది ఎగ్జిబిటర్లు తమ ఉత్పత్తులు. సమర్పణలను ప్రదర్శిస్తూ 2-రోజుల ప్రదర్శనను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఐఎస్‌పిఏ- చైర్మన్ జయంత్ డి పాటిల్ మాట్లాడుతూ ప్రధాన మంత్రి ప్రారంభించినప్పటి నుండి ఐఎస్‌పిఏ విధాన సంప్రదింపులు, పరిశ్రమల ప్రముఖులతో చర్చలకు సంబంధించి మొదటి సంవత్సరంలో గణనీయమైన పురోగతిని సాధించిందని ఆయన అన్నారు. చర్చలలో వివిధ మంత్రిత్వ శాఖలు, సంస్థల నుండి వచ్చిన మద్దతును మా సభ్యుల భాగస్వామ్యాన్ని మేము స్వాగతిస్తున్నాము అని అన్నారు. ఐఎస్‌పిఏ అనేది 50 మంది సభ్యుల బలమైన సంఘం అని చెప్పడానికి గర్వపడుతున్నాము, ఇది సంవత్సరానికి కేవలం 7 మంది సభ్యుల నుండి మాత్రమే ప్రారంభమవుతుంది. ఒక సంవత్సరం విషయం. ఈ సందర్భంగా డాక్టర్ జితేంద్ర సింగ్, . ఎమ్ఒ ఎస్ మినిస్ట్రీ ఆఫ్ ఎర్త్ సైన్సెస్, స్పేస్, సైన్స్ అండ్ టెక్నాలజీ, ప్రధానమంత్రి కార్యాలయం ఇలా అన్నారు "గత ఒక సంవత్సరంలో అంతరిక్ష రంగంలో సాధించిన ఈ మొత్తం వ్యాయామానికి గొప్ప క్రెడిట్ గత కొన్ని సంవత్సరాలుగా పొడిగించడమేనని నేను భావిస్తున్నాను.

మునుగోడులో గులాబీ జెండెగరేయాలి

-కూసుకుంట్ల'ను భారీ మెజారిటీతో గెలిపించాలి

-మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ,టీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి

రాజన్న సిరిసిల్ల, అక్టోబర్ 25: (నేటినిజం ప్రతినిధి): రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ఏ రాష్ట్రంలో లేవని, దేశానికే దిక్సూచిగా తెలంగాణ రాష్ట్రాన్ని నిలిపిన ఘనత సీఎం కేసీఆర్ కే దక్కిందని వేములవాడ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ,టీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఏనుగు మనోహర్ రెడ్డి అన్నారు. మునుగోడు ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం మునుగోడు నియోజకవర్గంలోని గట్టు గట్టు ప్పల్ మండల కేంద్రంలో పలు వార్డులో ఏనుగు మనోహర్ రెడ్డి ఇంటింటి ప్రచారంలో పాల్గొని కారు గుర్తుకు ఓటు వేసి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. మునుగోడు నియోజకవర్గం ప్రజలు కేసీఆర్ కు మద్దతుగా నిలవాలని, కారు గుర్తుకు ఓటు వేసి తెలంగాణ ఇంటి పార్టీ సత్తా చాటాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు టీఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు .

పోలీసు అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం

-ఫ్లాగ్ డే సందర్భంగా జిల్లా పోలీస్ శాఖ వారి ఆధ్వర్యంలో సైకిల్ ర్యాలీ

రాజన్న సిరిసిల్ల, అక్టోబర్ 25: (నేటినిజం ప్రతినిధి): పోలీస్ అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయమని జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే అన్నారు .పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలాల్లో భాగంగా మంగళవారం రాజన్న సిరిసిల్ల జిల్లా పోలీస్ వారి ఆధ్వర్యంలో సైకిల్ ర్యాలీనిర్వహించారు సిరిసిల్ల పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా నుండి నేతన్న చౌక్ కొత్త చెరువు గుండా మానేరు తీరాన గల బతుకమ్మ ఘాట్ వరకు సైకిల్ ర్యాలీ కొనసాగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్పీమాట్లాడుతూ.ప్రజా రక్షణలో, శాంతి భద్రతల పరిరక్షణలో నిబద్ధతతో విధి నిర్వహణ చేస్తూ ప్రాణాలను సైతం లెక్క చేయకుండా ముందుకు సాగుతున్న పోలీసుల కృషి అభినందనీయమని చెప్పారు. దేశ వ్యాప్తంగా ప్రజా క్షేమం కోసం పని చేస్తూ అమరులైన వారి త్యాగాలను స్మరించుకునేలా ప్రతి సంవత్సరం పోలీస్ ఫ్లాగ్ డే నిర్వహిస్తున్నామని చెప్పారు. అమరుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకుని ప్రజలతో మరింత మమేకం అవుతూ మన్ననలు పొందాలని ఆయన సూచించారు. తెలంగాణ పోలీసులకు దేశంలోనే మంచి పేరు ఉన్నదని, దానిని మరింత ఇనుమడింపజేసే విధంగా పని చేయాలన్నారు. పోలీస్ అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయమని,వారి ఆశయ సాధన కోసం సమాజంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా మెలగాలని సూచించారు. సైక్లింగ్ చేయడం వల్ల ఆరోగ్యవంతమైన శరీరాన్ని పొందవచ్చునని ప్రతి ఒక్కరూ ప్రతిరోజు ఒక గంట సేపు సైక్లింగ్ చేయాలన్నారు.పోలీసుల అమరవీరుల వారోత్సవాలాల్లో భాగంగా వ్యాసరచన పోటీలు,షార్ట్ ఫిలిమ్స్, ఫోటోగ్రఫీ,ఓపెన్ హౌస్, సైకిల్ ర్యాలీ,రక్తధన శిబిరం కార్యక్రమలు నిర్వహించామని వీరికి 31వ తేదీన బహుమతులు అందజేస్తామని అన్నారు.ఈ ర్యాలీలో సి.ఐ లు అనిల్ కుమార్,ఉపేందర్, ఆర్.ఐలుకుమారస్వామి,యాదగిరి, ఎస్.ఐ లు ఆర్.ఎస్.ఐ లు అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

పెండింగ్లో ఉన్న ఫీజు రీయంబర్స్ మెంట్ విడుదల చేయాలంటూ జాయింట్ కలెక్టర్ వినితపత్రం

రాజన్న సిరిసిల్ల, అక్టోబర్ 25: (నేటినిజం ప్రతినిధి): తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న విద్యార్థుల ఫీజు రీయింబర్స్ మెంట్ 3,500 కోట్ల బకాయిలను తక్షణమే విడుదల చేయాలని రాజన్న సిరిసిల్ల జిల్లా జాయింట్ కలెక్టర్ గారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా టీఎన్ ఎస్ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు పల్లపల్లి రవీందర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పరిపాలనా ఏ విధంగా ఉన్నది అంటే దున్నపోతు మీద వర్షం కురిసినట్టుగా ఉంది.విద్యార్థులకు 3,500 కోట్ల ఫీజ్ బకాయిలు చెల్లించకుండా జాప్యం చేస్తున్నారు. నిజంగా ఈ ప్రభుత్వ వైఖరి ఏ విధంగా ఉన్నది అంటే ఉన్నవాడికే చదువు లేనివాడికి కేసీఆర్ ప్రవేశ పెట్టిన గోర్లు, బర్లు అన్న విధంగా ఉంది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయకుండా విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడటం సబబు కాదని ముఖ్యమంత్రి కెసిఆర్ విద్యార్థుల ప్రాణాలను సైతం ఫణం పెట్టి గద్దెనెక్కరాని గుర్తుచేశారు ఈరోజు ఆ విద్యార్థులకు మొండి చేయిచూపిస్తున్న కెసిఆర్ కు తగినగుణపాఠం చెప్తాం అని ఇప్పటికైనా ఫీజు రీయింబర్స్మెంట్ ను విడుదల చేయపోతే ప్రగతి భవన్ ను ముట్టడి చేస్తాం అని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో టీఎన్ ఎస్ ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బండి శ్రీకాంత్, టీఎన్ ఎస్ ఎఫ్ కరీంనగర్ పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి మోతె రాజిరెడ్డి, చేనేత పార్లమెంట్ అధ్యక్షుడు రిక్కమల్ల మనోజ్ కుమార్, ముస్తాబాద్ మండల అధ్యక్షుడు వేముల వెంకట్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు...

Printed, Published and own ed by VEENADAS, at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telang ana. Published at SRT-74, Jaw ahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana. 'Editor: B. Devadas. **RNI No.52865/93.**
E-mail :netinijam93@gmail.com.